# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 31-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:84 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## హైదరాబాద్‌లో దారుణం..

హైదరాబాద్ చైతన్యపురి ఠాణా పరిధిలో దారుణం జరిగింది. అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ విషయమై జరిగిన గొడవ ఒకరి ప్రాణాలు తీసింది. కొత్తపేట వైష్ణవి రుతిక అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 21న ఈ దారుణ ఘటన జరగగా, ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పూర్తి వివరాల్లోకి వెళితే... ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి మండలం నారాయణపురం

## 28 రోజులు మాత్రమే మిగిలాయి

మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ సినిమా జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ టీజర్లు, ట్రైలర్, పోస్టర్లు, పాటలు కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి.

### పాక్ దాడుల బాధితులకు త్వరలోనే

## ప్యాకేజీ ఇస్తాం

- బీఎస్ఎఫ్ దెబ్బకు పాక్ విలవిల్లాడిందన్న అమిత్ షా
- పాక్ నిఘా వ్యవస్థ ఛిన్నాభిన్నమయిందని వ్యాఖ్య
- పాకిస్థాన్ కోలుకోవడానికి కనీసం నాలుగైదేళ్లు పడుతుంది: అమిత్ షా




### బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్

# విలవిల్లాడింది..




**బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు...**

- ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుందని ఎద్దేవా
- పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని వెల్లడి
- భారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారం
- కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,మే30,(నిజం చెపుతాం) భారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు.

### తెలంగాణ ప్రగతి

## ప్రపంచానికే ఆదర్శం

- లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో కేటీఆర్ కీలక ప్రసంగం
- సంపద సృష్టించి, అట్టడుగు వర్గాలకు పంచడమే తమ విధానమని వెల్లడి
- కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల విజయాలను ప్రస్తావించిన కేటీఆర్
- కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేశామన్న కేటీఆర్




## నష్టాలతో ముగిసిన మార్కెట్లు

- -ఆటో, మెటల్, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- -182 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- - 82 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ




న్యూఢిల్లీ,మే30,(నిజం చెపుతాం) దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన బలహీన సంకేతాలతో ఉదయం నష్టాలతో ప్రారంభమైనప్పటికీ, కొన్ని ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో కాసేపు లాభాల బాట పట్టాయి.

### రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి

## అడ్డుపడుతున్నారు

- కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆస్తి గొడవలు
- ఆస్తుల కోసం కేసీఆర్ కుటుంబంలో ఫైట్ జరుగుతోందన్న కోమటిరెడ్డి
- కేటీఆర్, కవిత, హరీశ్ రావు మధ్య విభేదాలున్నాయని వెల్లడి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




### ఆపరేషన్ సిందూర్

## ముగియలేదు..




- -ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి
- నౌకాదళ సముద్ర సంసిద్ధతను ప్రశంసించిన రాజ్‌నాథ్
- పాక్ మరోసారి వస్తే కోలుకునే అవకాశమివ్వం
- పాక్ మళ్ళీ కవ్విస్తే కోలుకోలేని దెబ్బ తీస్తాం
- పాకిస్థాన్‌కు మరోసారి గట్టి హెచ్చరిక జారీ

### ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి

## ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

- ప్రభుత్వ ఉద్యోగుల అలసత్వంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫైర్
- సూర్యాపేటలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల పర్యటన
- ప్రభుత్వమే చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టీకరణ

మే30,(నిజం చెపుతాం) ప్రభుత్వ ఉద్యోగులు పనితీరులో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, పాలనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధిక మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని, చివరి గింజ వరకూ కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు.




### సైన్యాన్ని కించపరచడం కాంగ్రెస్‌కు

## పరిపాటిగా మారింది

- - పాక్‌తో యుద్ధ విరమణపై ప్రధాని మోదీని విమర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ నాయకుల తీవ్ర ఆగ్రహం
- - రఫేల్ గురించి మాట్లాడితే పిల్లలు నవ్వుతారని బీజేపీ వ్యాఖ్య
- - కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి




హైదరాబాద్,మే30(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ, రఫేల్ యుద్ధ విమానాల అంశాలపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలను తెలంగాణ బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైఖరిని తప్పుబడుతూ తీవ్రంగా స్పందించారు.

### నా జెండా, అజెండా

## బీఆర్ఎస్సే ..

- కేసీఆర్‌కు రాసిన లేఖ లీకేజీపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్పందన
- నా జెండా, అజెండా బీఆర్ఎస్సే అంటూ స్పష్టీకరణ
- బీజేపీతో పొత్తును, బీఆర్ఎస్ ను విలీనం చేసే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్,మే30(నిజం చెపుతాం) తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బయటకు రావడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి తీవ్రంగా స్పందించారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రాసిన లేఖ ఎలా బహిర్గతమైందో, దీని వెనుక ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలని ఆమె డిమాండ్ చేశారు లేఖ రాయడానికి ముందే కేసీఆర్‌ను కలిసే అవకాశం వచ్చినా, కొన్ని కారణాల వల్ల కలవలేకపోయానని కవిత తెలిపారు.




### ఐక్యరాజ్యసమితికి తీవ్ర ఆర్థిక కష్టాలు...

- ఐటీకే కాదు, ఐక్యరాజ్యసమితికీ తప్పని లేఆఫ్స్
- ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న యూఎన్
- అమెరికా నుంచి నిధుల కోతే ప్రధాన కారణం
- 7 వేల మంది ఉద్యోగులను తొలగించేందుకు రంగం సిద్ధం



ఉద్యోగాల కోత (లేఆఫ్స్) అనే మాట కేవలం ఐటీ, ఇతర కార్పొరేట్ సంస్థలకే పరిమితం కాలేదు. ప్రపంచ శాంతి, మానవతా సేవలకు ప్రతీకగా నిలిచే ఐక్యరాజ్యసమితి (యూఎన్) కూడా ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తున్నట్లు తెలుస్తోంది.

# అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేసిన:ఇంజ నరేష్

రాజపేట,మే30(నిజంచెపుతాం) రాజపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వేల్పుల మల్లయ్య ఒంటరిగా ఉంటూ అనారోగ్యంతో మరణించగా, అంత్యక్రియలకు శుక్రవారం ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ రూ. 5వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మరియు బీర్ల ఫౌండేషన్ తరపున బియ్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం పాండు,ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్, శ్రీరాములు,స్టీవెన్,బాబు, చేర్యాల నాగయ్య,నరేష్,వినోద్,ఇంజ నర్సయ్య,దాస్, లక్ష్మయ్య,స్వామి,వెంకటేష్ ,కర్ణాకర్,జయంత్, బాబూరావు,వేల్పుల



సంజయ్,బబ్లు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సుధాకర్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డుకు ఎంపికైన మల్లేశం సినిమా

ఆలేరు మే 30 (నిజం చెపుతాం)చేనేత బతుకులను కండ్లకు అద్దినట్టుగా చింతకింది మల్లేశం తన తల్లి ఆసుపోయడానికి పడుతున్న బాధను చూసి చెల్లించిపోయి ఏడు సంవత్సరాలు కఠోరమైన కష్టంతో ఆసు యంత్రాన్ని సృష్టించి గతంలో అబ్దుల్ కలాం అవార్డు,పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. ఎన్నో ఇన్నోవేషన్స్ లో పాల్గొని చేనేత రంగానికి సులభమైన పద్ధతిలో యంత్రాన్ని






తయారుచేసి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి చింతకింది మల్లేశం.ఈ సందర్భంగా చింతకింది మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ గద్దర్ అవార్డుకు మల్లేశం సినిమాకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.మల్లేశం సినిమాకు దర్శకత్వం,నిర్మాత,కథ స్క్రీన్ ప్లే వహించిన రాజు రాచకొండకు మరియు నటీ, నటీమణులు ప్రియదర్శి,అనన్యకు మరియు సినిమా నిర్మాణంలో పనిచేసిన వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికులకు అండగా సిఐటియు...





## -తుర్కపల్లి సురేందర్

వలిగొండ మే 30 (నిజం చెపుతాంసంఘటిత అసంఘటిత కార్మికులకు అండ సిఐటియు అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ముందు జెండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ 1970లో ఏర్పడిన ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడ్డ నాటి నుండి నిరంతరం కార్మికులకు కోసం వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడడం జరుగుతుందని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న పాలకవర్గాలు చట్టాలను మారుస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సిఐటియు చేసే పోరాటాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మికులు స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ మండల నాయకులు కొండ నరసింహ, ఉక్కుర్తి రాములు, ఎడవల్లి ఎల్లమయ్య, అమాలి కార్మిక సంఘం మండల అధ్యక్షులు జన్ని జంగయ్య, గాడిపెల్లి నరసింహ, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ మే 30 నిజం చెపుతాం న్యూస్ మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంను కేంద్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తుందని దశల వారీగా గ్రామీణ ఉ పాధి హామీ పథకంకు నిదుల కోరత సృష్టిస్తుందని ఉపాధి కూలీల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించడం లేదనీ బ్లాక్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య ఆరోపించారుహుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. 100రోజుల పని కూలీలకు కలిపించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అవుతుందని అలాగే కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం తగదన్నారు.. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే కేంద్ర ప్రభుత్వ ప్రమాద బీమా వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి ఐఎన్టియూసి నాయకులు మద్దం నాగేందర్ రాయపూడి రామారావు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ మండల కార్యదర్శిగా హనుమంతరావు ఎన్నిక

## - సహాయకార్యదర్శిగా రాజేశ్వరరావు

కోదాడ, మే 30(నిజం చెపుతాం)కోదాడ పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో పోతురాజు సత్యనారాయణ అధ్యక్షతన గురువారం నాలుగవ సిపిఐ మండల మహాసభను నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శిగా బత్తినేని హనుమంతరావు సహాయ కార్యదర్శిగా పోతురాజు రాజేశ్వరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ ,గ్రామాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు , కోదాడ మండలంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నాయకుల పూర్తి సహాయ సహకారాలతో బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు వీరితోపాటు ఏడుగురు సభ్యుల మండల కార్యవర్గం బత్తినేని హనుమంతరావు, పోతురాజు రాజేశ్వరరావు, బొల్లు



ప్రసాదు, మాతంగి ప్రసాదు , కొండా కోటేశ్వరరావు ,కంబాల స్వామి, పస్తం సుందరయ్య ,గోసు నగేష్ మధ్యానపు హైమావతి ఆహ్వాన కమిటీ సభ్యులుగా గొట్టెముక్కల కోటి నారాయణ, పోతురాజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హెూదా కల్పించాలి

## -ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం

వలిగొండ మే 30 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హెూదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో డిప్యూటీ డెమో అధికారి అంజయ్య కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో ప్రారంభించిన వెల్వర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేటి వరకు గెజిటెడ్ హెూదా కల్పించలేకపోయారని దీంతో ఈ ఆసుపత్రికి వచ్చే రోగులుగాని, వివిధ సంతకాల కోసం వచ్చే ప్రజలు గాని వేములకొండ ఆసుపత్రి పై ఆధారపడవలసి వస్తుందని వెంటనే స్వతంత్ర హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా కేటాయించినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే ఆసుపత్రిలో డ్యూటీ నిర్వహిస్తున్నారని మరొక డాక్టర్ ను వలిగొండకు డిప్యూటేషన్ పై పంపించారన్నారు. గతంలో కూడా వేములకొండ, ఆత్మకూర్ లకు



ఇదే రకంగా డిప్యూటేషన్ లపై పంపించడం జరిగిందని పేరుకు మాత్రమే డాక్టర్లని వారిని వివిధ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతున్నారని వెంటనే డిప్యూటేషన్లను రద్దుచేసి వెలువర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు ఉండే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్, సిహెచ్ఓ, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్వీపర్, నైట్ వాచ్మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి వెలువర్తి ఆసుపత్రి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, నాయకులు వేముల నాగరాజు, మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి రవి



హుజూర్ నగర్ మే 30 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసిన సందర్భంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త గెల్లి రవి ని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన



హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, పట్టణ ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ మాజీ కౌన్సిలర్స్ మరియు నియోజకవర్గానికి సంబంధించిన మండల అధ్యక్షులుఎక్స్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఎక్స్ సర్పంచ్లు ,ఎక్స్ ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# మూడో వార్డులో సీసీ రోడ్డు ను ప్రారంభించిన మున్సిపాలిటీమాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్ నగర్ మే 30 నిజం చెపుతాం న్యూస్ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారం తో మున్ముందు మరింత అభివృద్ధి చేసుకుంటాంగడిచిన ఐదు సంవత్సరాల్లో మూడవ వార్డ్ రూపు రేఖలు మార్చేశాంమాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డ్ నందు గణేష్ నగర్ లో మున్సిపల్ నిధులు నుండి సుమారు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలు ప్రస్తుత మంత్రివర్యులు అప్పటి పార్లమెంట్ సభ్యులుగా వార్డ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేశారనివారి సహాయ సహకారాలతో హుజూర్ నగర్ మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దబోతున్నామని తెలియ జేయడం జరిగిందికార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు 25వ వార్డ్ కంటెస్టెంట్ కౌన్సిలర్ చంద్రశేఖర్,



మూడవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు పగిడి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల వెంకటరెడ్డి, ఉత్తమ్ సార్ సోషల్ మీడియా సోల్జర్స్ దగ్గుపాటి బాబురావు, కార్తీక్, నియోజకవర్గ యూత్ సెక్రెటరీ పిల్లి శివ,గణేష్ నగర్ కాలనీ వాసులు బండి వెంకటరెడ్డి పిలై రామ్మూర్తి నగేష్ గారు, వెంకటేశ్వర్లు గారు లు పాల్గొన్నారు

# బూరుగడ్డ దేవాలయంలో గోమాత పూజ కార్యక్రమం

హుజూర్ నగర్ మే 30 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును,ఈరోజు శుక్రవారం సందర్భంగా ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం



జరిగినది, గోపూజ కు సహకరించిన భక్తులులి:- ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణా దంపతుల యూఎస్ఏ వాస్తవ్యులు. గింజల నరేందర్ రెడ్డి ధర్మపత్ని వాసంతి దంపతులు. కొండూరీ ఇందిరా హరీష్ ధర్మపత్ని మాధురి దంపతులు. మంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు సురభి సైదులు. మేకపోతుల వెంకటేశ్వర్లు. చెన్నగాని మట్టపల్లి. సత్యనారాయణ. ప్రదీప్ వర్మ. అనసూర్యమ్మ. శాంతమ్మ. కళ్యాణి. సైధమ్మ. రమాదేవి. పుష్ప. లక్ష్మమ్మ. మంగమ్మ. ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

# గ్రామ రెవిన్యూ ఫలితాలు విడుదల



హుజూర్నగర్ మే 30 నిజం చెపుతాం న్యూస్ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ రెవిన్యూ అధికారి ఫలితాలు వెల్లడించారు అందులో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో గోవిందపురంనుకు చెందిన దళిత యువ కెరటం బండ్ల అన్నపూర్ణ తండ్రి వెంకటేశ్వర్లు గ్రామ రెవెన్యూ ఫలితాలలో స్టేట్ 603 ర్యాంకు సాధించి జిల్లా వైస్ గా 16వ ర్యాంకు సాధించినది

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



వలిగొండ మే 30 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కొమ్మగాని వెంకటేష్ గౌడ్ (47) తాటి చెట్టు పైనుండి పడి మృతి చెందాడు. మృతుడు వృత్తిరీత్యా గీత కార్మికుడు. రోజువారి వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాటి చెట్టు పై కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడగా స్థానికులు 108 కు సమాచారం అందించారు. వెంటనే భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్లు మృతి చెందాడని తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు...

### - ఉప్పల్ హిల్స్, శ్రీ సాయి కాలనీ అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులు



మేడ్చ ల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 30 (నిజం చెపుతా%శీ%)ఉప్పల్ హిల్స్ శ్రీ సాయి కాలనీ అభివృద్ధి పనులకు 90 లక్షల నిధులు మంజూరు పత్రాలను అందచేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, దీంతో పాటు ఉప్పల్ డివిజన్‌లోని కాలనీలలో సీసీ రోడ్లు అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ అభివృద్ధికి కావాల్సిన నిధులను తెప్పిస్తూ పనులను చేపడుతున్నట్టుగా చెప్పారుఉప్పల్ డివిజన్ లోని ఉప్పల్ హిల్స్, శుక్రవారం ఉప్పల్ హిల్స్ , కురుమ నగర్, శ్రీ సాయి కాలనీ వాసులకు మంజూరు పత్రాలను మందుముల పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, పి రామచందర, గోవిందు,మహేందర్, అనిత,సుధాకర్ రెడ్డి , టి విజయ సింగ్, సత్యనారాయణ చారి, అక్కు రవి,నాగరాజు, శ్రీనివాసు, నాగరాజు యాదవ్, వెంకటేష్, చందు , విమల్ ,హుస్సేన్ ఇతరులు పాల్గొన్నారు

# నూతన రోడ్డు పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ కక్కిరేణి చేతన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 30 ( నిజం చెబుతాం ) శుక్రవారం ఉదయము హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డివిజన్లోని మధుర నగర్ లో సిసి రోడ్డు పనులు ఒక కోటి ఏడు లక్షలు, బృందావన్ కాలనీలో సీసీ రోడ్డు పనులు 40 లక్షల రూపాయల నిధులతో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా నూతన రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ,ఈ కార్యక్రమంలో అధికారులు ఏయి సాయికిరణ్, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బండి పద్మ, రంగరవి,హేమంత్ మూలే, శాంతికుమార్, సాదినేని గీత, కొండేరు స్రవంతి, జిల్లా శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్ ,హరిబాబు, కాలనీ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో దిగవంత బండారి రాజారెడ్డి సంతాప సభ






### - బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తా
### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 30 (నిజం చెబుతాం)నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యం లో జరిగిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు. తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి , కాసం మహిపాల్ రెడ్డి సీనియర్ సిటిజన్ ప్రతినిధులు రవీంద్ర నాథ్ టాగూర్ , రామ్ మోహన్ రావు , శంకర్ రావు, సూర్యనారాయణ, కృష్ణ మూర్తి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 30(నిజం చెపుతాం)నిజాంపేట్ మండల, గ్రామం లో శుక్రవారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదవాడి కోసం ఆలోచించే పార్టీ అని పేదవాడి కడుపు నింపాలని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అలాగే ప్రతి మహిళలకు ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణం మరియు ప్రతి పేదవాడి ఇండ్లల్లో వెలుగులు నింపాలని గ్రామలలో పట్టణలలో ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్ధవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు .అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ మా జీవితంలో మేం కలలో కూడా ఇల్లు కడతామో లేదో అనుకున్నాం కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి సహకారంతో మా సొంతింటి కలలను నిజం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే గారికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు ఎమ్మెల్యే గారితో చెప్పారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ఎంపీడీవో సంగ్రామ్, హౌసింగ్ ఎఇ,శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, రాధకిషన్ సెట్,లింగ రెడ్డి మాజీ ఎంపిటీసీ,శంకర్,జింకల వెంకటేశం, మిస్కిన్ పాటిల్,కృష్ణ మాజీ ఎంపిటిసి, సుదర్శన్,ప్రదీప్ గౌడ్, నిజాం పేట్ మండల గ్రామ ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్త





### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 30 (నిజం చెపుతాం)ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం హబ్సీగూడ డివిజన్ పరిధిలోని మధురా నగర్ లో 7 కోట్ల రూపాయల నిధులతో అలాగే 40 లక్ష రూపాయల నిధులతో బృందావన్ కాలనీ లో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన , కాలని వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 30 (నిజం చెబుతా%శీ%) డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ టిఫిన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా నిర్వహకులు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కాసం మహిపాల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఫిలిం అవార్డులను రద్దు చేయండి...

### - తెలంగాణ సినిమా వేదిక (టీసీవి) డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 30 (నిజం చెబుతాం)శుక్రవారం హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సినిమా వేదిక ఆధ్వర్యంలో గద్దర్ పేరిట ప్రకటించిన అవార్డ్స్ అంశం పై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. తెలంగాణ సినిమా వేదిక కో కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశంలో టి సి వి అధ్యక్షులు తుమ్మల ప్రాపుల్ రామ్ రెడ్డి, సినీ దర్శకులు ఎండి రఫీ, సీనియర్ జర్నలిస్ట్ స్కై బాబా, టి సి వి రాష్ట్ర కన్వీనర్ లారా, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు సుధాకర్ తదితరులు మాట్లాడారు, తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డు ఆంధ్ర పెద్దల కనుసనల్లో జరిగింది, 2014 నుండి చేసిన అవార్డుల ఎంపిక సరైంది కాదు, గద్దర్ ఫిలిం అవార్డులను వెంటనే రద్దుచేసి, కమిటీ వేసి తెలంగాణ సినిమాలకె గద్దర్ ఫిలిం అవార్డులు ఇవ్వాలని వక్తలు డిమాండ్ చేశారు.సినిమా అవార్డు ఎంపికలో ఆంధ్ర వాళ్ళు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు.తెలంగాణ కవులు కళాకారులు, సినిమా రచయితలు , ఆర్టిస్టులు అందరూ తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని వారు డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు తెలంగాణ సినిమా రంగం విభజన జరగలేదని, తెలంగాణ ఫిలిం ఛాంబర్ కు కోరలు లేకుండా చేశారని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ సినిమాకు జరుగుతున్న అన్యాయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోతే తగు గుణపాఠం చెబుతామని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమం లో మురలీధర్ దేశపాండే, పంజాలా శ్రవణ్ గౌడ్, నరసింహారెడ్డి రవి,హరి, అరుణ, సుజి, ప్రసాద్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి ఫిల్మ్ అవార్డులు 2025..

### - తెలుగు ఫిలిం ఛాంబర్ లో దాసరి అవార్డులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 30 (నిజం చెబుతాం) సినీ వినీలాకాశంలో ఓ దిగ్గజం దాసరి నారాయణరావు, ఆయన సుమారు 250 సినిమాలు సొంతంగా నిర్మించి కథ మాటలు పాటలు స్క్రీన్ పే దర్శకత్వం అన్ని రంగాలలో ఆయనకంటూ ఒక పేరు తెచ్చుకొని లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు గిన్నిస్ బుక్ లో పేరు సంపాదించుకున్న నటులు నిర్మాత ఎన్నో అవార్డులు గెలుచుకున్న దాసరి నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన పేరు మీద అవార్డులు ప్రకటించడం హర్షినియం అందులో జైహింద్ పిక్చర్స్ అధినేత తెలంగాణ నటుడు నిర్మాత పంజాల జైహింద్ గౌడ్ కార్మికుల కోసం తెలంగాణ ఫిల్మ్ జేఏసీ ఏర్పాటు చేసి కార్మికుల పరంగా హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ఆయనకి ఈ అవార్డు రావడం అభినందనీయమని అవార్డు ప్రకటించిన కమిటీకి ధన్యవాదాలు తెలియజేసిన జైహింద్ గౌడ్ అభిమానులు

# మాన్యువల్ స్కావెంజర్ రహిత జిల్లాగా నారాయణపేట.



నారాయణపేట జిల్లా ప్రతినిధిమే 30 (నిజం చెపుతాం)జిల్లాను మాన్యువల్ స్కావెంజర్ రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసుప్రీం కోర్ట్ ఉత్తర్వుల ప్రకారం మాన్యువల్ స్కావెంజర్స్ జిల్లా స్థాయి సర్వే కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 1న నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ విధి విధానాలకు సంబంధించి గ్రామ, మున్సిపాలిటీ స్థాయిలలో, రైల్వే మొదలగు సంస్థలలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. పూర్తి స్థాయి నివేధిక ఈనెల 14 వరకు తయారుచేయబడిందనీ, అయితే అ నివేధికలో నారాయణపేట్ జిల్లా నందు మాన్యువల్ స్కావెంజింగ్ పని ఎక్కడ కూడా చేయటం లేదని పేర్కొనడం జరిగింధి. అయితే ప్రభుత్వ ఆధేశాల మేరకు 14 నుండి 28 వరకు సెల్ఫ్ డిక్లరేషన్ కు సమయం ఇవ్వడము జరిగిందన్నారు. అయితే ఎవరు కూడా మేము మాన్యువల్ స్కావెంజింగ్ ఇంకా చేస్తున్నాము అని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ఎవరు ఫిర్యాదు చేయలేదన్నారు. కావున నారాయణపేట్ జిల్లాను మాన్యువల్ స్కావెంజింగ్ రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# తెలుగు చిత్రసీమలో దాసరిది మర్చిపోలేని పాత్ర ...



## మే 30 దర్శకరత్న దాసరి నారాయణరావు వర్ధంతి,

తెలుగు సినిమా రంగంలో ఆయన ఒక ట్రెండ్ సెట్టర్ చిత్ర నిర్మాణంలో ఏ విభాగంలోనైనా ఆయన ప్రత్యేకమైన శైలి, ఆయన ప్రత్యేక గుర్తింపు పొందిన దర్శకులు విలక్షణ నటులు, మాటలు పాటల రచయిత చిత్ర నిర్మాత అత్యధిక చిత్రాల దర్శకునిగా తెలుగు హిందీ భాషల్లో 151 సినిమాలకు దర్శకత్వం వహించడం ద్వారా లింక్క బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కారు గిన్నిస్ బుక్ లో స్థానం, పొందారు 53 సినిమాలు స్వయంగా నిర్మించారు 250కి పైగా చిత్రాలలో మాటల, పాటల రచయితగా పనిచేశారు తెలుగు తమిళం కన్నడ భాషలలో చిత్రాలు నటించి నటనకు గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ నటుడిగా బహుమతి కూడా పొందారు అంతే కాదు రాజకీయ నాయకులు కేంద్ర మంత్రిగా సుపరిచితులు ఆయనే బహుముఖ ప్రజ్ఞాశాలి దాసరి నారాయణరావు, దాసరి నారాయణరావు (మే 4 1947 మే 30 1917) కళాశాలలో చదివే రోజులలో బీఏ డిగ్రీతో ఉత్తీర్ణులు కావడంతో పాటు దాసరి అనేక నాటక పోటీలలో కూడా పాల్గొనేవారు అనతి కాలంలోనే ప్రతిభ గల రంగస్థలం నటుడిగా నాటక రచయితగా చిత్ర దర్శకుడిగా గుర్తింపు పొందారు మోహన్ బాబు ఆర్.నారాయణమూర్తి కోడి రామకృష్ణ రేలంగి నరసింహారావు రవి రాజా పినిశెట్టి తదితరులు నటులు దర్శకుడు ఎందరో సాంకేతిక నిపుణులను దాసరి తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం చేశారు సినీ రంగానికి పరిచయం చేసి ఎదిగేందుకు చేయూత అందించారు ఒక సమయంలో ఆయన పేరిట తెలుగు నేలపై పద్దెనిమిది వందలకు పైగా దాసరి అభిమాన సంఘాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు, ఆదుర్తి సుబ్బారావు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్గా శిష్యరికం చేసి సినిమా దర్శకత్వంలో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని అలవర్చుకున్నారు,తర్వాత భిన్నమైన చిత్రాలను రూపొందించారు 1974లో తాతా–మనమడు సినిమాతో సినీ ప్రస్థానం ప్రారంభించిన దాసరి తొలి సినిమాకి నంది అవార్డు అందుకుని సంచలన సృష్టించారు తాత మనవాడు స్వర్గం నరకం మేఘసందేశం మామగారు అనేక అవార్డులు తెచ్చిపెట్టాయి. మేఘసందేశం చిత్రానికి కేమ్స్ చికాగో మాస్కో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శించారు,దాసరి తీసిన బొబ్బిలి పులి సర్దార్ పాపారాయుడు చిత్రాలు నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశంలో ప్రధాన పాత్ర వహించాయి మామగారు సూరిగాడు ఒసేయ్ రాములమ్మ చిత్రాలు దాసరి నటన కౌశలానికి మచ్చుతునకలుగా మిగిలాయి ఆ సినిమాలలో నటనకు దాసరి అనేక విమర్శకుల ప్రశంసలు బహుమతులు అందుకున్నారు, 1947 మే 4న పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జన్మించారు ఆయన తండ్రి తరం వరకు వారి కుటుంబంలో ఎవరు చదువుకోలేదు దాసరి ని చదివించే క్రమంలో ఆరో తరగతి కొచ్చేసరికి వారి ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బ తిన్నది స్కూల్ ఫీజు 3పావుల కట్టడానికి కూడా డబ్బులేక బడిమాని ఒక వడ్రంగి దుకాణంలో నెలకు రూపాయికి పనిచేయాల్సి వచ్చింది అయితే ఒక మాస్టర్ సహాయంతో మళ్ళీ చదువు కొనసాగించారు రామోజీరావు వారపత్రిక ఈనాడుకు దీటుగా భావించి ఉదయం దినపత్రిక ఆయన ప్రారంభించి కొత్త జర్నలిజానికి పురుడు పోశారు ఎందరినో జర్నలిస్టులు గా తీర్చిదిద్దారు రాజీవ్ గాంధీ పాలన కాలంలో దాసరి కాంగ్రెస్ పార్టీ పక్షాన ఔత్సాహికులై ఎన్నికల ప్రచారం సాగించారు రాజీవ్ హత్యానంతరం పార్టీకి కాస్త దూరంగా జరిగారు, 1990 దశకం చివరిలో ఆయన తెలుగు తల్లి పేరిట రాజకీయ పార్టీ ప్రారంభించారు ఆ పార్టీకి కోస్తా ప్రాంతాల లోని కాపు వర్గాల నుండి మంచి స్పందన లభించింది తర్వాత మాత్రం కాంగ్రెస్ పార్టీకి అనుకూలరై కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు బొగ్గు గనుల శాఖకు కేంద్ర మంత్రిగా వ్యవహరించారు సోనియా గాంధీకి సన్నిహితులుగా మెదిలారు . 1974లో తాతా–మనముల చిత్రానికి నంది అవార్డు స్వర్గం నరకం సినిమాకి ఉత్తమ చిత్రంగా బంగారు నంది బహుమతి 1983లో మేఘసందేశాన్ని చిత్రానికి గాను ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డు 1992లో మామగారు చిత్రానికి గాని ఉత్తమ నటుడు నంది అవార్డు 1986లో తెలుగు సంస్కృతి తెలుగు చిత్ర రంగంనకు ఆయన చేసిన సేవలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ ఫిలింఫేర్ అవార్డు ఆరుసార్లు మద్రాస్ ఫిలిం ఫాన్స్ అవార్డు ఐదుసార్లు సినీ హెరాల్డ్ అవార్డు 10 సంవత్సరాలు వరుసగా పొందారు జ్యోతి చిత్ర నుండి సూపర్ డైరెక్టర్ అవార్డును మూడుసార్లు పాతకాలం నాటి ఆంధ్రపత్రిక నుండి ఉత్తమ దర్శకుడిగా ఆరుసార్లు ఎంపికయ్యారు తెలుగు సినీ పరిశ్రమలో ఎన్టీఆర్ దాసరి నారాయణరావు సూపర్ హిట్ కాంబినేషన్ కాగా ఎన్టీఆర్ రాజకీయాలలో ప్రవేశించిన సమయానికి దాసరి తలకెక్కించిన చిత్రాలు ప్రధాన పాత్రలు పోషించాయి ఎన్టీఆర్ దాసరి నారాయణరావు కలేకర్ రావు మొదటిసారి మనుషులంతా ఒకటే సినిమా రాగా బాక్స్ ఆఫీస్ సూపర్ హిట్ గా నిలిచింది ఎన్టీఆర్ దాసరి నారాయణరావు కాంబినేషన్లో వచ్చిన రెండో చిత్రం సర్కస్ రాముడు మూడో చిత్రం సర్దార్ పాపారాయుడు నాలుగో చిత్రప విశ్వరూపం 5వ చిత్రం బొబ్బిలి పులి ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ దగ్గర బ్లాక్ బ్లాస్టర్ తెలుగు ప్రజల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన దాసరి నారాయణరావు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ 2017 మే 30న మరణించారు



సేకరణ ఆనంద అనుదీప్
జర్నలిస్ట్

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి



ఇచ్చోడ మే 30,(నిజం చెపుతాం న్యూస్) ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. ఇచ్చోడ మండలంలోని జామిడీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ఇళ్ల నిర్మాణం మరింత వేగాంతం చేయాలని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు కట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం ద్వారా బిల్లులు మంజూరు చేయిస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములు ఆక్రమించడం సరికాదు



ఇచ్చోడ మే 30,(నిజం చెపుతాంన్యూస్) కొన్ని శతాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీల భూముల భూముల అక్రమణ ఆపాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇచ్చోడ లో క్షేత్రఅధికారి పుండలిక్ కు రైతులతో కలిసి మెమోరండం అందజేశారు. వేల ఎకరాలు ఉన్న అగ్రకులాలను వదిలి జీవనోపాధి కోసం భూములు సాగు చేస్తున్న బడుగువర్గాల రైతులపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు.

## 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్' రాష్ట్ర కమిటీలో ఆత్రం సుగుణక్కకు చోటు



అదిలాబాద్ మే 30,(నిజం చెపుతాం న్యూస్)తెలంగాణ కాంగ్రెస్ లో 'సంవిధాన్ బచావో ప్రోగ్రామ్' కమిటీని జాతీయ కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసింది.16మందితో సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ కమిటీని నియమిస్తూ గురువారం రాత్రి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కె.సి వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ కమిటీలో కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఆత్రం సుగుణక్కకి చోటు దక్కింది..ఈమేరకు జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానానికి సుగుణక్క కృతజ్ఞతలు తెలిపారు.పి.వినయ్ కుమార్ (ఛైర్మన్), అద్దంకి దయాకర్, కె. శంకరయ్య, ఎన్.బాలు నాయక్, ఎ.నర్సిరెడ్డి, ఆత్రం సుగుణ, రాచమళ్ల సిద్ధేశ్వర్, సంతోష్ కొలకొండ, డా.పులి అనిల్ కుమార్, జూలూరి ధనలక్ష్మి, మజీద్ ఖాన్, జి.రాములు, అర్జున్ రావు, శౌరి, కొల్లం వల్లభ్ రెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

## విత్తన షాపుల తనిఖీ...

### - రైతులకు అందుబాటులో పత్తి విత్తనాలు



తలమడుగు మే 29( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలం లోని కుచ్లాపూర్ లింగీ సుంకిడి గ్రామాలలో గల సీడ్ మరియు ఫెర్టిలైజర్ దుకాణంల యొక్క సీడ్ స్టాక్ వివరాలను పరిశీలించరు మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తన స్టాక్ రిజిస్టర్ మరియు రశీదు పుస్తకాలను పరిశీలించడం జరిగింది ప్రతి రైతుకు విత్తనాలు కొనేటప్పుడు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించడం జరిగింది ఎవరు కూడా ప్యాకెట్ పైన ఉన్న ధర కంటే ఎక్కువకు అమ్మకూడదు అని అలాగే మండలం లోని దాదాపు 50000 ప్రత్తి విత్తన పాకెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలుపడం జరిగింది .రైతులు అందరూ ఒకే రకమైన విత్తనాలు కాకుండా అన్ని రకాల విత్తనాలు తీసుకోవాలని మండల రైతులకు విజ్ఞప్తి చేయడం అయినది.

## చైల్డ్ పోర్న్ వీడియోలు అప్ లోడ్...


### - సిరికొండకు చెందిన వ్యక్తి రిమాండ్
### -ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ వెల్లడి



సిరికొండ మే 30,(నిజం చెపుతాం న్యూస్) సిరికొండ మండల కేంద్రంలో చైల్డ్ పోర్న్ వీడియోలు చూసి, వాటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన సిరికొండ కు చెందిన పెందూరు ఆత్మకర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ తెలిపారు. ఆమె విలేకరులతో వివరాలు వెల్లడించారు. పెందురు ఆత్మకర్ పిల్లలపై జరుగు అత్యాచార వీడియోలను సోషల్ మీడియాలో అప్ లోన్ చేసినట్టు అతనిపై హైదరాబాద్ చైల్డ్ టిప్ లైన్ వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ చేశారన్నారు. చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సైబర్ నేరాల పరిధిలోనికి వస్తుందని సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చర్యలకు దారితీస్తుందని ఏఎస్పీ తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల సోషల్ మీడియా నియోగంపై నిఘా ఉంచాలని, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## వేక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను నిరోధించాలి

### - జాతీయ కీటక జనిత సమావేశం లో పాల్గొన్న జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ వంశీకృష్ణ డాక్టర్ హరీష్






తలమడుగు మే 29( నిజం చెపుతాం ప్రతినిధి): రానున్నది వర్షాకాలం వ్యాధులు సంక్రమించే అవకాశమున్న కాలం వర్షాకాలం దీని ఉద్దేశించి అంతర్ రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్రలోని నాగపూర్ లో కీటక జనతా వ్యాధుల నివారణ జాతీయ సమావేశాన్ని సెంట్రల్ ఏజెన్సీ ద్వారా వేక్టర్ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదిలాబాద్ జిల్లా నుంచి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ తలమడుగు వైద్య అధికారి హరీష్ ఈ సమావేశానికి హాజరవ్వడం జరిగింది. ప్రోగ్రాం ఆఫీసర్ వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఈ కీటకజనిత వ్యాధులు అనగా డెంగ్యూ మలేరియా ఫైలేరియా ఆయా వ్యాధులు సంక్రమించకుండా కావలసిన జాగ్రత్తలను తీసుకోవాలని మంచి శుద్ధి చేసిన నీళ్లనే ప్రజలు తాగాలని ఇంటిని ఒంటిని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలంలో ఈ వ్యాధులు రాకుండా ప్రజలు ముందుగానే ఆలోచించి ఈ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. మండల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఈ వ్యాధుల పట్ల వర్షాకాలం సంక్రమించే ఇతర వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఉండాలని సూచించారు. అదేవిధంగా మహారాష్ట్ర నుంచి తెలంగాణకు తెలంగాణ నుంచి మహారాష్ట్రకు వలసగా వెళ్లే ప్రజల నుంచి కూడా ఈ వ్యాధులు వెళ్లే అవకాశం ఉందని వారిని కూడా ఈ జాతీయ కీటక జనతా ఏజెన్సీ వారిని గమనిస్తూ వారిని ముందుగానే అధికారులు వారిపై దృష్టి సారించి ఈ వ్యాధులు సంక్రమించకుండా చూసుకుంటారని తెలపడం జరిగింది

## సేత రాష్ట్ర కోశాధికారికి జిల్లా కమిటీ సన్మానం



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఎన్నికలలో ఆదిలాబాద్ జిల్లా నుండి గడుగు మహేందర్ ని రాష్ట్ర కోశాధికారిగా ఎన్నుకున్నందున జిల్లా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కేంద్రంలోని మామ్స్ కిచెన్ బా%శీ%క్వెట్ హాల్లో ఘనంగా సన్మానించారు. జిల్లా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల సమస్యలను రాష్ట్రస్థాయిలో పరిష్కరిస్తారని జిల్లా కమిటీ ఆశ భావం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సేత జిల్లా అధ్యక్షులు వెంకట్, జనరల్ సెక్రెటరీ.బి శ్రీనివాస్, కోశాధికారి. పి .శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంజీవ్, గౌరవ అధ్యక్షులు చందన్ బాబు మరియు జిల్లా కమిటీ మెంబర్స్ నరేష్, గిరి ప్రాపసాద్, సుజిత్, సంధ్యారాణి, సౌజన్య, కిషోర్, లు పాల్గొన్నారు

## రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం

### - లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన ఎంపీడీఓ



తల మడుగు మే 29 ( నిజం చెపుతాం ప్రతినిధి): ఇందిరమ్మ ఇల్లు రెండవ దశలో 415 మంజూరైన అయినట్లు మండల ఎంపీడీఓ శేకేర్ తెలిపారు శుక్రవారం 14 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించి మార్కవుట్ ఖోడాడ్ సుంకిడి తలమడుగు కప్పర్దేవి గ్రామల లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీ లను అందించారు ఎంపీడీఓ శేకేర్ మాట్లాడుతూ లబ్ధిదారులు వెంటనే పనులు మొదలు పెట్టుకోవాలని తెలిపారు వీరి వెంట ఎంపీవో వినోద్ కుమార్ హౌసింగ్ అధికారి పంచాయతీ కార్యదర్శి గజానాన్ శివకుమార్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నూతన సీఐగా బాధ్యతల స్వీకరణ !



జన్నారం, మే 30, (నిజం చెపుతాం న్యూస్): లక్షెట్టిపేట నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా డి. రమణమూర్తి స్థానిక సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ సీఐగా విధులు చేపట్టిన అల్లం నరేంధర్ బదిలీ కావడంతో , ఆయన స్థానంలో సీఐగా పూర్తిబాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ ని లక్షెట్టిపేట ఎస్సై సురేష్ , జన్నారం ఎస్సై రాజవర్ధన్ , దండేపల్లి ఎస్సై తహసోద్దీన్ తో పాటు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం , మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ రమణమూర్తి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని, గంజాయి,మత్తు పదార్థాలకు యువత అలవాటు పడకూడదని,ప్రతీ ఒక్క వాహనదారుడు రోడ్డు భద్రత, నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్‌ల పంపిణీ

జన్నారం, మే 30, (నిజం చెపుతాం న్యూస్): మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని పలు పాఠశాలలకు 2025-2026 విద్యా సంవత్సరం కు సంబంధించిన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు ఈరోజు నుండి వివిధ పాఠశాలలకు పంపిణీ చేయడం జరుగుతుందని జన్నారం మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్ కుమార్ తెలిపారు.పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్ దుస్తులు అందజేయడం జరుగుతుందని , ఒక జత యూనిఫామ్ కుట్టించడం కూడా జరిగిందని ఇప్పటికే 50 శాతం యూనిఫామ్ లు కుట్టడం పూర్తయిందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రాజన్న సేవలో తెలంగాణ హైకోర్టు జస్టీస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణ

వేములవాడ మే 30 (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసినటువంటి తెలంగాణ హైకోర్టు జస్టిస్ అలిశెట్టి లక్ష్మీ నారాయణకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అటు తదుపరి న్యాయమూర్తి శ్రీ లక్ష్మీ గణపతి దర్శనం, స్వామివారి దర్శనం మరియు అమ్మవార్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అధికారులు అద్దాల మండపంలో ఆశీర్వచన ఏర్పాట్లు చేయగా, ఆలయ అర్చకులు మరియు వేద పండితులు అలిశెట్టి లక్ష్మీ నారాయణకి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి జస్టిస్ కి శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.



# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ..

వేములవాడ మే 30 (నిజం చెపుతాం)ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామివారి క్షేత్రానికి భక్తుల తాకిడి కొనసాగుతోంది. శుక్రవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. విద్యాసంస్థలకు వేసవి సెలవులు ముగుస్తుండటంతో పాటు కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లి వచ్చిన వారు కుటుంబసభ్యులతో తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. కల్యాణకట్ట, ధర్మగుండం, ఆలయ పరిసరాలు, వివిధ క్యూలైన్లు, ప్రాంగణం, ప్రసాదాల విక్రయ కేంద్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి కోడె మొక్కులను



కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు.

# అత్యవసర పరిస్థితులలో రక్తదానం చెసిన యువకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా, మే 30, (నిజం చెపుతాం)లింగంపల్లి పావని అనే ప్రగ్నెన్సీ మహిళకు ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉందని వాత్సల్య ఫౌండేషన్ సంప్రదించగా, సభ్యులు ప్రమోద్, రవీందర్ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని భావించి ఏ పాజిటివ్ రక్తదానం చేయడానికి సివిల్ హాస్పిటల్ కి వచ్చి రక్తదానం చేయడం జరిగింది. రక్త దాతలు రవీందర్ ప్రమోద్ మాట్లాడుతూ, అన్ని దానాల కెల్లా రక్తదానం మహా గొప్పది ప్రతి ఒక్కరు రక్తదానం చేసి, ప్రాణదాతలు అవ్వాలనీ ఇది నేను 53వ సారి రక్తదానం చేయడం జరిగింధని, ఆరోగ్య వంతమైన యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చని ఈ సంధర్భంగా తేలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకారపు సుధాకర్, ఎర్రజయ్ కుమార్, మెరుగు ప్రసాద్, అనిల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.




# 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన కోయల్ కార్ మస్తాన్

వేములవాడ మే 30 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణం లోని 21వ వార్డుకు చెందిన పూదరి సుగుణ భర్త ముత్తయ్య దంపతులకు వారి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోయల్ కార్ మస్తాన్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. అలాగే 21వ వార్డ్ ఇంచార్జి కోయల్ కార్ మస్తాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మరియు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి 21వ వార్డ్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే 21 వ వార్డులో ఎటువంటి సమస్య ఉన్న నీటి సమస్య గాని, డ్రైనేజీ సమస్య గాని మా దృష్టికి తీసుకువస్తే తక్షణమే మీ ముందుకు వచ్చి దగ్గరుండి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్తాదు కృష్ణ, ఖమ్మం గణేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్, కూర దేవయ్య, తూమ్ మధు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, మందుల విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న అరుణ్ ఏజెన్సీ ఫర్టిలైజర్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలోని విత్తనాలు, పురుగుమందుల ప్యాకింగ్, లేబుళ్లు, అమ్మకాల రిజిస్టర్లు, నిల్వల వివరాలు కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, నకిలీ విత్తనాల కారణంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిషేధించిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవని, నిబంధనల్ని అతిక్రమించిన వారి మీద చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అధికారులు



రెగ్యులర్‌గా దుకాణాలపై తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకాలపై కఠినంగా చర్యలు తీసుకుని రైతుల ప్రయోజనాలను కాపాడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు నాణ్యంగా తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే యూనిఫామ్లు (ఏకరూప దుస్తులు) నాణ్యంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గాం, మంజులాపూర్‌లో ఏర్పాటు చేసిన యూనిఫాం తయారీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుస్తుల కుట్టు నాణ్యతను, తయారీ విధానాన్ని సమీక్షించిన కలెక్టర్... విద్యార్థులకు ఇవ్వబోయే దుస్తులు కచ్చితంగా కొలతలకు తగినట్లుగా ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు యూనిఫామ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారుదుస్తుల తయారీదారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్... నాణ్యత విషయంలో ఏమాత్రం తేడా ఉండకూడదన్నారు. ఈ పరిశీలనలో



డీఆర్‌డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, విద్యాశాఖ అధికారులు లింబాద్రి, ప్రవీణ్, తహసీల్దార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బోరెగాం గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం) ముధోల్ మండలం బోరెగాం గ్రామంలోని సర్వే నంబరు 249లో ఇటీవల కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత భూమి హద్దులను గుర్తించారు. అనంతరం ఆ అక్రమ ఆక్రమణలను తొలగిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టారు.ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని జిల్లా యంత్రాంగం నియమించింది. ప్రస్తుతం ఆ కమిటీ విచారణ కొనసాగిస్తున్నది. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా నివారించేలా జిల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతోంది.అయితే ఈ వ్యవహారంలో కొంతమంది వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసత్య ప్రచారాలు, పుకార్లు వ్యాప్తి చేయడానికి యత్నిస్తున్నట్లు గుర్తించబడింది.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, "ప్రజలు ఎవరూ



అసత్య ప్రచారాలు, పుకార్లను నమ్మవద్దు. బోరెగాం గ్రామ ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం పూర్తి అండగా నిలుస్తోంది. ఎక్కడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాము అని స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ కూలీరెట్లు 600 రూపాయలకు పెంచాలి

**- సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని**

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)నిర్మల్ కలెక్టరేట్ .ఉపాధి హామీ కూలీల కూలీరెట్లు 600 రూపాయలకు పెంచాలని ,సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ పనుల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ ,జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నరసయ్య ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బర్కుంట గంగారం తిమ్మాపురం ముత్తన్న నాయకులు చింతకుంట శంకర్ కదాం దినేష్, బీరోళ్ళ నవీన్ ,మహిళ కూలీలు కూతాడి విజయ, నీలగిరి పోసాని తదితరులు పాల్గొన్నారు. డిమాండ్స్ ఉపాధి హామీ పనుల్లో వస్తున్న సమస్యలను పరిష్కరించాలని, రోజుకూలి 600




రూపాయలు చెల్లించాలని సంవత్సరానికి ₹200 రోజులు పని దినాలు కల్పించాలని ,ఉపాధి హామీ కూలీల ,ఫీల్డ్ అసిస్టెంట్ ల ఇతర సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ,కూలీలకు గడ్డపార, తట్ట, పారా పనిముట్లు కొనుగోలు చేసి ఇవ్వాలని ,ఉపాధి బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని ,ఉదయము సాయంత్రం రెండు ఫోటోలు తీసి పంపాలనే నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. అభినందనలతో డాకూర్ తిరుపతి జిల్లా అధ్యక్షులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- సిఐ ఎం కొండలరావు**

ఆలేరు మే 30 (నిజం చెపుతాం)సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ కొండలరావు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం నాడు అతిథి గృహం వద్ద ఎస్.ఐ రజనీక ర్ తో కలిసి సైబర్ నేరాల పట్ల అక్కడున్న పలువురికి అవగాహన కల్పించారు.ఫోన్ యాప్ ల పేరుతో పలు రకాల మోసాలు జరుగుతున్నాయని,మీకు లోన్లు వచ్చినయని,బహుమతులు వచ్చాయని,కరెంటు బిల్లు పే చేయాల్సి ఉందని,సైబర్ నేరగాళ్లు వలపన్ని మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.ఆన్లైన్ గేమ్ లకు యువత దూరంగా ఉండాలని సూచించారు.ఆన్లైన్ గేమ్ ఆడటం ద్వారా విద్యావంతులు సైతం మోసపోయి,అప్పుల పాలై క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు ఉ



న్నాయని,గతంలో జరిగిన పలు సంఘటనాల గురించి గుర్తు చేశారు.భూ సమస్యల గురించి మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలపై కూర్చొని మాట్లాడుకోవాలని,గొడవలకు దిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు.అనుమానితుపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.దూరా ప్రాంతాలకు వెళ్లే వారు స్థానికంగా పోలీసులకు సమాచారం అందించాలని,విలువైన వస్తువులు,బంగారు ఆభరణములు,డబ్బులు బ్యాంకులలో,లాకర్లలో భద్రపరుచుకోవాలని తెలియజేశారు.అసాంఘిక శక్తుల పట్ల పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతుందన్నారు.మండల వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా మొబైల్ పెట్రోలింగ్ గస్తి తిరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,ప్రజలు పాల్గొన్నారు.

# చలో జలవిహార్..టీజేఫ్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం

శేరిలింగంపల్లి, మే 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈనెల 31 శనివారం రోజు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి జర్నలిస్టులందరం భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు గా మనం ఉద్యమంలో ముందున్నాం. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఫ్) వేదికగా 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్ట్ లు' అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కదం తొక్కాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో మనం ఉండటం మన తరం జర్నలిస్ట్ ల అదృష్టం. అందుకే టీజేఫ్ ను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రజతోత్సవ సంబురాలు జరుపుకోవాలని మన నాయకత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం నగరంలోని నెక్లెస్ రోడ్ జలవిహార్ లో నిర్వహించనున్న టీజేఫ్ రజతోత్సవ వేడుకలకు మనమందరం తరలి వెళ్ళి మన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంబరాలు చేసుకుందాం. శేరిలింగంపల్లి జర్నలిస్ట్ లందరం



ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దాం. వేదిక : నెక్లెస్ రోడ్, జలవిహార్ సమయం : ఉదయం 10 గంటలు. గమనిక – రేపు ఉదయం 9 గంటలకు చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద కలుసుకొని ర్యాలీగా జలవిహార్ కు తరలి వెళ్దాం..

# నిర్మాణంలో ఉన్న భవనం పైనుండి పడి యువకుడి మృతి

శేరిలింగంపల్లి, మే 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం మదీనాగూడ లో నిర్మాణంలో ఉన్న ఓ భవనం పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడి భవన కార్మికుడు మృతి చెందిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ లోని మదీనగూడలో నిర్మాణంలో ఉన్న భవనంలో కార్మికుడిగా పనిచేస్తున్న చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బికెన్ (21)



ప్రమాదవశాత్తు భవనం మూడవ అంతస్తు పై నుండీ కింద పడిపోవడంతో. తీవ్రంగా గాయపడిన బికెన్ తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటన గురించి తెలుసుకున్న మియాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించి భవన యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి ఆర్ కృష్ణయ్య...

## - భేరి రామ్ చందర్ యాదవ్ డిమాండ్

శేరిలింగంపల్లి, మే 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విద్యానగర్ బిసి భవన్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ టైగర్ ఆర్ కృష్ణన్న మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. స్థానిక సంస్థల్లో( సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపల్ కార్పొరేషన్)లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి



దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, మరియు బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు.

# ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే జరిమానా

జడ్చర్ల మే 30(నిజం చెపుతాం )జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డ్ వెంకటేశ్వర కాలనీ లీలా కిరాణం లో మున్సిపల్ సిబ్బంది కమీషనర్ లక్ష్మారెడ్డి అదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని రూ 1000 జరిమానా విధించారు కిరాణా షాప్ లె కాకుండా చికెన్ సెంటర్స్ రెస్టారెంట్స్ హోటల్స్ సూపర్ మార్కెట్స్ తనిఖీ చేయడం జరిగింది వ్యాపారులు ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్లుఅమ్మ వద్దని సూచించారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగేష్ బాల వెంకటేష్ రవి మున్సిపల్ సిబ్బంది



# బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తో పాటు గోల్కొండ తహసిల్దారు అహల్యను కలిసిన గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు...



గండిపేట్, మే 30 (నిజం చెపుతాం): చారిత్రాత్మకమైన గోల్కొండ కోట బోనాల ఉత్సవాలకు రాష్ట్ర బీసీ కమిషన్ నిరంజన్ తోపాటు గోల్కొండ తహసిల్దార్ అహల్యాను బోనాల ఉత్సవాల కు శ్రీ జగదాంబ జగదాంబ మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ చంటిబాబు తో పాటు కమిటీ సభ్యులు ఆహ్వానించారు ఈ సందర్భంగా బీసీ కమిషన్ నిరంజన్ తోపాటు గోల్కొండ మండల తహసిల్దార్ అహల్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాలు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని అందుకోసం ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు కాంగ్రెస్ నాయకులు పసుపులేటి శ్రీనివాసు, ఆకుల చంద్రశేఖర్, సంతోష్ గౌడ్ తో పాటు నాయకులు సన్మానించినవాళ్లు ఉన్నారు.



# రోడ్డుపై ఫిట్స్ వచ్చిన మహిళకి ప్రాధమిక చికిత్సలు నిర్వహించిన పేట్ల బురుజు సూపరింటెండెంట్ జయ రెడ్డి...

గండిపేట్, మే 30 (నిజం చెపుతాం): రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళకి ఫిట్స్ రావడంతో పేట్ల బురుజు సూపరింటెండెంట్ టి. జయ రెడ్డి ప్రాథమిక చికిత్స నిర్వహించి ప్రాణాలను కాపాడారు. శుక్రవారం సాయంత్రం పెట్ల బురుజు ఆసుపత్రి సూపరింటెండెంట్ విధులు ముగించుకుని ఇంటికి వెళుతుండగా పంజాగుట్ట సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళకి ఫిట్స్ వచ్చి కింద పడిపోయింది. అదే సమయంలో అటువైపు గుండా వెళ్తున్న సూపరింటెండెంట్ వాహనం నుంచి దిగి వెంటనే ఫిట్స్ వచ్చిన మహిళ కు ప్రాథమిక చికిత్సలు నిర్వహించి ప్రాణాలను కాపాడారు. ఈ క్రమంలో మహిళ ప్రాణాలు కాపాడిన సూపరింటెండెంట్ జయ రెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.




# నల్ల పోచమ్మ దేవాలయంలో పూజలు...





గండిపేట్, మే 30 (నిజం చెపుతాం): నల్ల పోచమ్మ దేవాలయంలో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు అమ్మవారికి ఘనంగా ఆలయ నిర్వాహకులు పూజలు నిర్వహించారు. అహల్యబాయి 300 వ జయంతి పురస్కరించుకొని హారతి కార్యక్రమాన్ని గోల్కొండ బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, పూర్ణచందర్రావు, గోపిరెడ్డి నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు గీత, చున్ను భాయ్, శ్రవణ్, ఆమంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకం పై రైతులకు అవగాహన..

మాడ్గుల మే 30 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకంపై రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ నాగార్జున కుమార్, డాక్టర్ భార్గవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుధీర్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ దిలీప్ వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వ్యవసాయ విధానాలపై, అధిక లాభాలు వచ్చే ఉద్యానవన పంటలపై,రోబోటిక్,ఆటో మిషన్లను ఏ విధంగా వినియోగించాలో రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు తమ పొలంలోని మట్టిని పరీక్షించుకొని వాటికి తగిన విధంగా మందులు వాడాలని సూచించారు. పశువులలో వచ్చే వ్యాధులను,పశువుల మేత కొరకు వినియోగించే గడ్డిజా తుల రకాలను వాటిలో ఉండే పోషక విలువలను రైతులకు వివరించినట్టు వారు తెలిపారు. అదేవిధంగా



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందజేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించినట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జోష్న దుర్గాప్రసన్న,భార్గవి,ప్రియాంక, నవ్య,రాజేష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# పేలిన ఏసీ కంప్రెషర్లు.. భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ సారధి స్టూడియో ఎదురుగా దివ్యశక్తి భవన్ అపార్ట్మెంట్ (రెసిడెన్షియల్ బిల్డింగ్) రెండోవ ఫ్లోర్ లో ఏసీ కంప్రెషర్లు పేలడంతో ఎగిసిపడిన మంటలు. సత్వరమే సమాచారం తెలుచుకొనిఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది, రెసిడెన్షియల్ బిల్డింగ్ లో కమర్షియల్ ఆఫీస్ పెట్టడం పైగా ఫైర్ సేఫ్టీ ఎక్యూఫ్మెంట్ వాడక పోవడం వల్ల మంటలు చెలరేగినట్లు ఫైర్ డిపార్ట్మెంట్ %జ×,ఎవీజ% అధికారులు తెలిపారు,ఫైర్ సేఫ్టీ ఎక్యూఫ్మెంట్ లేక పోవడం వల్ల కొంత ఆస్తి నష్టం కూడా జరిగింది అని వెల్లడించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన మధురానగర్ పోలీసులు విచారణ అనంతరం వివరాలు సేకరించి తెలుపుతామన్నారు



# దేవాలయానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే

మే 30,బాలానగర్ (నిజంచెపుతాం )శుక్రవారం బాలానగర్ మండలం లోని తిరుమలగిరి గ్రామంలో కోటమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు బొడ్రాయి పండుగకి గాను 100000/- (లక్ష రూపాయలు)విరాళం ఇచ్చిన జడ్చర్ల శాసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి మరియు జనంపల్లి దుష్యంత్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు మోహన్ నాయక్ హన్మంతు నాయక్ తిరుమలగిరి మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్ తిరుమలయ్య గ్రామ అధ్యక్షులు లింగం యూత్ అధ్యక్షులు బద్రి శ్రీను రమేష్ నవీన్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నారాయణ నాయక్ మరియు రాఘవేందర్ నాయక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టైటిల్ మంత్రులతో సమీక్షా సమావేశం పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

మే 30, జడ్చర్ల (నిజంచెపుతాం )మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ నగర్, నారాయణపేట్ జిల్లాల సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జరిగిన రివ్యూ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు, జిల్లా ఇంచార్జి మంత్రి లిదామోదర్ రాజనర్సింహ లి, ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు లిజూపల్లి కృష్ణారావు లి,సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు లిజనంపల్లి అనిరుధ్ రెడ్డి మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు



# గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరిపించాలి



సోమాజిగూడ ప్రెస్ క్లబ్ మే 30 (నిజం చెప్తాం)ఇటీవల గుల్జార్ హౌస్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని బాధిత కుటుంబానికి చెందిన సంతోష్ గుప్తా కోరారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గోషామహల్ నివాసి శ్రీనివాస్,న్యాయవాది అతుల్ అగర్వాల్తో కలిసి మాట్లాడారు. అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం వల్లే (17) మంది ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా మాట్లాడడం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అన్నారు. ఘటన జరిగిన గంట వరకు అగ్నిమాపక శాఖ వాహనాలు రాకపోవడం వచ్చిన వాహనాల్లో సరైన సిబ్బంది నీటి సదుపాయం లేకపోవడంతోనే మరణాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ ఘటన యావత్ దేశాన్ని కలిచి వేసిందని అన్నారు గాయపడ్డ వారిని ఆసుపత్రికి తీసుకువెళ్లిన అనంతరం ఉస్మానియా వైద్యుల నిర్లక్ష్యంతో మరో ముగ్గురు మృత్యువాత పడ్డారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పట్టిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం జ్యూడిషియల్ ఎంక్వయిరీ ఆదేశించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని చెప్పారు..బాధితుల కుటుంబ సభ్యులు:సంతోషి గుప్త,నితీష్ గుప్తా, శ్రీనివాస్,అతులు అగర్వాల్

# ప్రోగ్రాం బాగా చేశారు యడవల్లి నాయకులను అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



పాలేరు, మే 30 ( నిజం చెపుతాం న్యూస్ ) ప్రగతి భవనంలో భట్టిని కలిసిన మండల నాయకులు బి- బ్లాక్ మధిర నియోజకవర్గం అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబు.మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం పున: ప్రతిష్ట, భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు యడవల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి- బ్లాక్ మధిర నియోజకవర్గం అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి రాంబాబులను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందించారు. దేవుని కార్యక్రమాన్ని బ్రహ్మాండంగా నిర్వహించారని మంచి కార్యాచరణకు ఎప్పుడు దేవుడు ఆశీస్సులు అందుతాయన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రగతి భవనంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా భట్టి విక్రమార్కుని కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాన్ని, ప్రత్యేక అభిషేక లడ్డు నాయకులు కందిమళ్ళ వీరబాబు, చెరుకుపల్లి రాంబాబు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ పనులపై ఏమాత్రం రాజీలేకుండా తీర్చిదిద్దాలన్నారు. శ్రీ లక్ష్మీ నరసింహ ఆశీస్సులు మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుతాయన్నారు. అనంతరం భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినమ్మను కలిసి తిరుపతి లడ్డును (ప్రసాదం) అందించినారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకం పై రైతులకు అవగాహన



మాద్గుల మే 30 (నిజం చెపుతాం):మాద్గుల మండల కేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ పథకంపై రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ నాగార్జున కుమార్, డాక్టర్ భార్గవి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుధీర్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ దిలీప్ వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన వ్యవసాయ విధానాలపై, అధిక లాభాలు వచ్చే ఉద్యానవన పంటలపై,రోబోటిక్,ఆటో మిషన్లను ఏ విధంగా వినియోగించాలో రైతులకు వివరించారు.అదేవిధంగా రైతులు తమ పొలంలోని మట్టిని పరీక్షించుకొని వాటికి తగిన విధంగా మందులు వాడాలని సూచించారు. పశువులలో వచ్చే వ్యాధులను,పశువుల మేత కొరకు వినియోగించే గడ్డిజా తుల రకాలను వాటిలో ఉండే పోషక విలువలను రైతులకు వివరించినట్టు వారు తెలిపారు.అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందజేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించినట్టు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జోష్న దుర్గాప్రసన్న,భార్గవి,ప్రియాంక, నవ్య,రాజేష్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**- ఎమ్మార్పీఎస్**



పాలేరు, మే 30 ( నిజం చెపుతాం న్యూస్)తేదీ. 30-05-2025న కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) ఆధ్వర్యంలో నరసింహుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 15 మంజూరు కాగా ఈ 15 ఇళ్లలో ఒక్క ఇల్లు కూడా అత్యంత నిరుపేదలైన మాదిగలకు ఇవ్వకుండా, వ్యవసాయ భూములు, ఇప్పటికే ఇండ్లు ఉన్న ఇతర కులాల వారికి ఇళ్ళ పట్టాలు ఇవ్వటం అత్యంత దారుణమైన విషయమని ఈ యొక్క విషయము పై శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి మండల కేంద్రంలో నిరసన ప్రదర్శనతో పాటు స్థానిక ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి, పగిడి కత్తుల ఈదయ్య మాదిగ(రాష్ట్ర నాయకులు),చింతిరాల నాగభూషణం మాదిగ (జిల్లా నాయకులు)పులిపాటి వెంకన్న మాదిగ(జిల్లా నాయకులు),పగిడిపల్లి బాబు మాదిగ(జిల్లా నాయకులు),గోవింద్ సురేష్ మాదిగ(తిరుమల పాలెం మండల అధ్యక్షుడు), లు మాట్లాడుతూ పాలకులు ప్రజల సమక్షంలో మాట్లాడేటప్పుడు ఒక విధముగా మాట్లాడుతూ, చేసేటప్పుడు మరొక విధంగా చేస్తున్నారని, ఈ యొక్క విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపినారు. ప్రజాస్వామ్యం స్ఫూర్తికి విరుద్ధములో భాగంగానే నరసింహులగూడెం గ్రామంలో 15 ఇందిరమ్మ గృహాలు మంజూరు అయితే ఈ 15 ఇండ్లలో ఒక్క ఇల్లు కూడా ఆ యొక్క గ్రామంలో నిరుపేదలైన మరియు సుమారుగా 300 ఓటు బ్యాంకు ఉన్న మాదిగలకు ఇవ్వకుండా ఆ గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల వివక్షత పాటించినరని తెలిపినారు, ఈ యొక్క విషయములో స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకొని అన్యాయంనకు గురైన మాదిగలకు న్యాయం చేయాలని కోరినారు, అట్లనే ప్రభుత్వ అధికారులు కూడాఈ యొక్క విషయములో జోక్యం చేసుకొని ఒక్కసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిరుపేదలైన, అర్హత కలిగి ఉన్న మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేసినారు, లేనియెడల మంత్రి ఆఫీస్ ముందు గాని, లేదా మండల కేంద్రమునగల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు త్వరలోనే రిలే నిరాహార దీక్షలకు చేపడుతామని హెచ్చరించినారు. ఈ యొక్క కార్యక్రమంలో నరసింహ గూడెం గ్రామానికి సంబంధించిన సుమారుగా 100 మంది మాదిగల పాల్గొన్నారు.

# రైతులు రెవిన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

**- తహశీల్దార్ సునీతా ఎలిజబెత్**



పాలేరు, మే 30 ( నిజం చెపుతాం న్యూస్ ) భూభారతి చట్టం (2025) సంవత్సరంలో అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఈ జూన్ 3వ తారీకు నుండి ముదిగొండ మండలం పరిధిలో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని శుక్రవారం తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఓ ప్రకటనలో తెలిపారు. భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరే ఇతర భూ సమస్యలు ఉన్నా వచ్చే ఈ రెవెన్యూ సదస్సులో రైతులు పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జూన్ 2 న తెలంగాణ భవన్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




- అన్ని జిల్లా పార్టీ కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగరేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని కేటీఆర్ పిలుపు.- పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరిన కేటీఆర్. పాలేరు, మే 30 ( నిజం చెపుతాం న్యూస్ )14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జూన్ రెండవ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదన చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండా తోపాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు , మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతోపాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు.అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు , విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని కల్వకుంట్ల తారక రామ రావు ( కేటీఆర్) గుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు.తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతుబంధు , మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు గత పదేళ్లపాటు సాగిన తెలంగాణ ఉజ్వల ప్రయాణంలో కేసీఆర్ గారితో కలిసి నడిచిన వారందరికీ కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. మాయమాటలతో మభ్యపెట్టే ఢిల్లీ పార్టీలతో రాష్ట్ర ప్రయోజనాలు అడుగడుగునా దెబ్బతింటున్న ప్రస్తుత తరుణంలో తెలంగాణ సమాజమంతా అప్రమత్తంగా వ్యవహరించాలని కేటీఆర్ సూచించారు.

# 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి**



ఏటూరునాగారం(ములుగు) మే30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణలోఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణ%శీ%లో నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30వరకునిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోడీఈఓ పాణి, డిఎంహెచ్ గోపాల్ రావు , ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# భద్రమ్మ సేవలు మరువలేనివి...

**- సాయుధ పోరాటంలో భాగస్వామ్యంతో ఉద్యమించారు**

**- సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్లు: మే 30 నిజం చెపుతాం:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యంతో తమ్మారపు భద్రమ్మ ఉద్యమించారని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తమ్మారపు భద్రయ్య సతీమణి తమ్మారపు భద్రమ్మ ఏడో వర్ధంతినీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్తూపానికి మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నైజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో సాయుధ పోరాట యోధులైన కుటుంబ సభ్యులకు ఎంతో సహకరించారన్నారు. కుటుంబ సభ్యులు అడుగుజాడల్లో నడుస్తూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులు నిషేధం చేయడంతో రహస్యంగా భర్తను ఉంచి ధైర్య సాహసాలతో కుటుంబాన్ని పోషించి ఉద్యమానికి మరింతగా సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, కుటుంబ సభ్యులు తమ్మారపు వేంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం, తమ్మారపు బిక్షాలు, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బయ్యారం:మే.30.(నిజం చెవుతాం)బయ్యారం మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 45 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 61 మొత్తం 106 మంది లబ్ధిదారులకు 61 లక్షల 95 వేల 836 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిహెచ్. తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,చెరుకుపల్లి నరేందర్,జులకంటి సీతారాం రెడ్డి,కిషన్ నాయక్,సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి,తమ్మిశెట్టి వెంకటపతి,గుంజ వీరస్వామి,రాస మల్ల నాగేశ్వరరావు,పగడాల శ్రీనివాస్,ఎస్ కే బాబా,వీరబోయిన సంపత్,మండ నాగరాజు, పోతుగంటి సుమన్,బొమ్మ కంటి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ..



నారాయణపేట నియోజకవర్గ ఇంచార్జి మే 30(నిజం న్యూస్) చెన్నారావుపేట మండలం కేంద్రంలో దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ పంపిణీ చేసారు.. మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు తల్లి గారు కమలమ్మ అనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 60 వేల రూపాయల చెక్కుని అందించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య గౌడ్ నాయకులు మెంతుల రమేష్ ప్రతాప్ రెడ్డి రవి నాయక్ బాలు నాయక్ గూగులోత్ నాని స్వామి నాయక్ అబ్బు భూపాల్ గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

# బదిలీ పై వచ్చిన తహసీల్దార్ రాజు కి బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో సన్మానం




కొత్తగూడ మండల రిపోర్టర్ మే 30(నిజం న్యూస్)కొత్తగూడ మండలానికి బదిలీ పై వచ్చిన తహసీల్దార్ రాజు గారిని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు తహసీల్దార్ గారిని కొత్తగూడ మండలం లోని వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి, వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి, మాజీ మండల అధ్యక్షులు వాసం.మునిందర్, బీజేపీ మండల కోశాధికారి తుపాకుల.పరుశు రాం, సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బోడ. సుమన్ నాయక్,బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు గూడూరు. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఔషధ గుణాలు ఉన్న అగాకర (బోడ కాకర) సాగు చాలా ముఖ్యం

– జినుగు మరియన్న, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30,( నిజం చెబుతా%శీ% న్యూస్)డిమాండ్ ఉన్న పంటల సాగు విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు ఉన్న ఆగాకర (బోడకాకర) సాగుతో అధిక దిగుబడి %–% నికర ఆదాయం చిన్న, సన్నకారు రైతులకు గొప్ప వరం ప్రస్తుత వాతావరణ మార్పులు, పరిస్థితులు, ఆరోగ్య సంరక్షణ, డెంగీ, కరోనా, పలు వైరస్ ల వలన కలిగే అనారోగ్య లక్షణాల నుండి సంరక్షణకు, రోగ నిరోధక శక్తి పెరగాలంటే అధిక పోషకాలు ఔషధ గుణాలు ఉన్న ఆగాకర (బోడకాకర) సాగు చాలా ముఖ్యం. వీటిని ఏక పంటగా, అంతర పంటగా, బోర్డర్ పంటగా, టెర్రస్ (మిద్దె) తోటలుగా, ఇంటి అవరణంలో పెంచుకోవచ్చు. ఒకప్పుడు ఈ తీగ జాతి పంట అటవీ ప్రాతంలో సహజసిద్ధంగా పండేవి, రానురాను ఈ పంటకు మార్కెట్ డిమాండ్ పెరిగింది. దీనివలన రైతులు ఈ పంటను చిన్న చిన్న కమతాల్లో సాగు చేసుకోవచ్చు.

లాభాలు :

– బోడ కాకర సాగును అన్నీ పంటల కంటే ముందుగానే (మే నెలలోనే) ప్రారంభిస్తారు. 2 నెలలలోనే పంట చేతికొస్తుంది. 6 నెలల వరకు దిగుబడి ఉంటుంది.

– సీజన్, డిమాండ్ ను బట్టి కిలో రూ.80 నుండి రూ.200 వరకు ఉంటుంది.

– బోడ కాకరలో పోషకాలు , ప్రోటీన్లు మెండుగా ఉంటాయి. ఇతర కూరగాయలతో పోలిస్తే బోడకాకర సాగు లాభదాయకం

– ఒక ఎకరంలో 4 నుంచి 6 నెలల కాలం లో కనీసం రూ.4 లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది.

విత్తనం ద్వారా:

ఇది సులువైన పద్ధతి. విత్తనం మొలక 10 %–% 15 శాతంగా ఉంటుంది. అందులో మరల ఆడ, మగ మొక్కలు వుంటాయి. ఆడ మొక్కలు 15 %–% 20 శాతం ఉంటాయి. ఎకరాకు 2%శ%1 మీ. దూరంలో నాటుటకు 1000 ఆడ మొక్కలు అవసరం అవుతాయి. దీనికి 3000 మొక్కలు అనగా 9000 (మొలక 30% కనుక) గింజలు కావలసి వస్తాయి. ఈ విధంగా ఎకరాకు అరకుంచం విత్తనం అవసరమవుతుంది. పొలంలో 6%ఇ%6 మీ. దూరంలో నాటిన స్తంభాల మధ్య 2ఐ2 మీ. చొప్పున 16 మొక్కలు వస్తాయి. (అనగా 36 చ.మీ.లకు) ప్రతి 10 ఆడ మొక్కలకు 1 మగ మొక్కను విధిగా వుంచుకోవాలి. దాదాపు 1000 ఆడ మొక్కలకు 100 మగ మొక్కలు ఉండాలి. నారుమడిని 4ఐ1 మీ. సైజులో ఎత్తులో తయారుచేయాలి. 15 సెం.మీ. వరుసల మధ్య 10 సెం దూరంలో విత్తనాలు విత్తాలి. వీటిపై గడ్డి వేసి పెట్టాలి. 40–45 రోజులలో మొలకలు వస్తాయి.

మార్చి నెలాఖరులో నారుమడి వేస్తే, జూన్లో నాటుటకు తయారవుతాయి.



నాటుట:

దుంపలను గాని విత్తనం మొక్కలను 30%శ30ఐ%30 సెం.మీ. కొలతలు కలిగి పెంట ఎరువుతో నిండిన గుంతలలో నాటుకోవాలి. నేరుగా గుంతలలో విత్తనాలు నాటుకోవాలంటే ప్రతి గుంతకు 10–15 విత్తనాలు వేస్త 3–5 మొలకలు 40–45 రోజులలో వస్తాయి. అప్పుడు ఒక ఆడ తీగను వుంచి మిగతావి వేరే చోట నాటుకోవాలి.

పంట కాలం :

- మే/జూన్ నుంచి అక్టోబర్/నవంబర్ వరకు ఉంటాయి. తర్వాత తీగ చనిపోతుంది. దుంప భూమిలో సుప్తావస్థలో ఉంటుంది. మళ్లీ మే/జూన్‌లో మొలకెత్తుతుంది.
- అయితే జూన్ –అక్టోబర్ మధ్యలో ఎక్కువగా పూసే ఆడ మొక్కలను, తక్కువ ఎత్తులో పూసే మగ మొక్కలను ఎంచుకోవాలి.
- సాధారణంగా ఆకులు ఒకే తమ్మెతో తీగలు ఎక్కువ దిగుబడి ఉంటుంది. 2.5 కిలోలు మొక్కకు ఇస్తుంది. అదే ఆకులు 3–5 తమ్మెలుగా ఉన్నటువంటి తీగలు తక్కువ దిగుబడి అంటే 1.0–1.5 కిలోలు మొక్క ఇస్తుంది.
- అదే విత్తనమైతే ప్రతి గుంతలో 10–15 విత్తనాలు వేయాలి.
- అందులో నుంచి 3–5 పిలుకలు / మొక్కలు 40–45 రోజుల్లో వస్తాయి.

పందిరి: భూమికి 4–6 అడుగుల ఎత్తులో కొబ్బరి తాడు /జిఐ వైరులతో పందిరి ఏర్పరచుకోవాలి. తీగలను అంతటా పాకించాలి. లేదా ప్రతి మొక్క రెండు పాదలు ఏర్పాటు చేసుకొని తీగలను అల్లించవచ్చు.

దిగుబడి: దీన్ని సాధారణంగా వెజిటబుల్ చికెన్ అని అంటారు. పంట 45 నుంచి 50రోజుల్లో పూతకు వస్తుంది. పూత నుంచి కాయ కాయడానికి వారం రోజులు పడుతుంది. వారానికి రెండుసార్లు కోతకు వస్తుంది. ప్రతి కోతకు ఎకరం 40–50 కిలోలు వస్తాయి. సాధారణంగా 15–20 కిలోలు ఎకరానికి దిగుబడి వస్తుంది. ఆగష్టు నుండి అక్టోబరు చివరి దాకా కాయలు వస్తాయి. ఆపై తీగలు ఎండిపోతాయి. మరల మరుసటి సంవత్సరం తొలకరికి దుంపలు చిగురిస్తాయి. వారానికి రెండు సార్లు కోత వస్తుంది. ప్రతి కోతకు 40 కిలోల కాయలు వస్తాయి. 8–10 క్వి/ఎకరాకు, అధిక దిగుబడికి మొదటగా బ్రష్ తో మగ పూల నుండి పుప్పొడి సేకరించి, ఉదయం వేళలో ఆడ పూలపై అద్దాలి. వెదురు బుట్టలలో అడుగున ఎండుగడ్డి వేసి, కాయలతో నింపి తడి గోనె సంచిలో కప్పి ప్యాకింగ్ చేసి దూరం ప్రాంతాలకు మార్కెట్ చేస్తారు. కాపు అనంతరం నవంబరు నుండి నీరు పెట్టరాదు. నిద్రావస్థలో వుంచాలి. మరల మే నుండి మొలకలు వస్తాయి.

ముఖ్యాంశాలు:

– తప్పనిసరిగా ప్రతి 10 ఆడ మొక్కలకు, ఒక మగ మొక్క చొప్పున నాటుకోవాలి.

– మగపూల నుండి సేకరించిన పుప్పొడిని మెత్తటి బ్రష్ తో తీసుకొచ్చి ఆడపూలపై అద్దితే ఎక్కువ దిగుబడి వస్తుంది.్క వర్షాకాలంలో వర్షపాతం తక్కువైనపుడు 10 రోజులకోసారి తేలికపాటి తడులు ఇవ్వాలి.రాయితీలు: రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం నుండి పందిరి సాగుకు రూ. 50 వేల రాయితీ కలదు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు : అటవీ ప్రాంతంలో సహజసిద్ధంగా ఉండే బోడ కాకరలో విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు ఉన్నాయి. దీంతో మార్కెట్‌లో డిమాండ్ ఉన్నది. కిలో రూ.80 నుంచి రూ.200 ధర పలుకుతుంది. ఉద్యాన రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు.

# గత ఏడాది కంటే ఐదు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి

**- అందుకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు.**
**- చివరి దశలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ.**
**-రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**
**- జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల, సేకరణ,రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది.**
**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30,( నిజం చెపుతాం న్యూస్)శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి"తొర్రూరు మండలం అమ్మాపురం, మాటేడు," దంతాలపల్లి మండలం "కుమ్మరికుంట్ల," "నరసింహులపేట మండల" కేంద్రాలలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కలదని,ఈ రోజుసాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు,మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్స్ ద్వారా రోడ్డుపైకి దానియాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో ఈ కేంద్రంలో దానియాన్ని తరలించడం జరుగుతుందన్నారు,కుమ్మరి కుంట్లలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు,నరసింహపేట మండల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంత జాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు,హమాలీలను తో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మ శెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేష్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్న, లతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు, ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా ఈ కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ఆయన వారితో చెప్పారు,ధాన్యం సేకరణ రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం వర్షాలు పడే సూచన ఉన్నందున అందుకు తగిన విధంగా కేంద్రాల నిర్వహకులు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన



సూచించారు,పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు,ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన కోరారు,ధాన్యం కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు, ఫ్లిఏలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# షీ టీమ్స్ ,డ్రగ్స్,సైబర్ నేరాల పై అవగాహన...

**- సునంద, షీ టీం ఎస్ఐ, కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 30, (నిజం చెప్తా%శీ% న్యూస్).ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీం మహిళా ఎస్సై సునంద , సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ సంయుక్తంగా ఏకశిల ఏంజెల్స్ స్కూల్ మహబూబాబాద్ నందునిర్వహించుచున్నటువంటి గవర్నమెంట్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమం నందు వారు మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,లి ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.లి సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారుషీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని,తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని. షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని,



బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యతను ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నులి అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను,ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు టి సేప్ యాప్ గురించి దాని యొక్క పనితీరు గురించి దాన్ని ఒంటరిగా ప్రయాణించే మహిళలు లేదా విద్యార్థినీ విద్యార్థులు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి వివరించారు. ఫోక్సో చట్టం గురించి మానవ అక్రమ రవాణా గురించి బాల్యవివాహాలు గురించి రోడ్డు భద్రతా నియమాల గురించి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి , రమేష్ పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**- మిఠాయిలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



మహదేవపూర్ (భూపాలపల్లి) మే 30, (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయాల్లోకి వచ్చి కుల మతాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తూ తనదైన ముద్ర వేశారని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరి హృదయాల లో నిలిచిపోయాడని, అలాంటి శ్రీధర్ బాబు మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి, తులసి మహేష్, రత్న మహేష్ రెడ్డి, చిన్నోళ్ళ రాములు, ఓడేటి లక్ష్మారెడ్డి, ముల్కల సాంభం, చల్ల మహేష్, చల్ల బాబు, మనీష్, ఓడేటి రాజయ్య, ముల్కల శ్రీనివాస్, లేళ్ల సాంబం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య బోధించాలి





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- సాంకేతిక విజ్ఞానంపై అవగాహన పెంచాలి**
**-విద్యార్థులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలి**
**- పరిశోధనల కోసం విదేశీయులు భారత్ కు బారులు తీరాలి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రత్యేక అతిథిగా హాజరై అధ్యాపకులకు విద్యా బోధనలపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయినుండే విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా వారు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు.శాస్త్రవేత్తల బాల్యం వారి విద్యాభ్యాసం జీవన పోరాటం, నూతన ప్రయోగాల రూపకల్పన వైపుగా దారితీసిన పరిణామాలను పిల్లలకు వివరించాలన్నారు.విజ్ఞాన శాస్త్ర అధ్యయనం కోసం మనం విదేశాలకు వెళ్ళడం కాదు మన దేశానికి విదేశీయులు బారులు తీరే స్థాయికి మనం ఎదగాలని అది కేవలం నేటి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని రావుల గిరిధర్ పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో విద్య వైద్య వైజ్ఞానిక ఖగోళాది మున్నగు శాస్త్రాలలో భారతీయుల సామర్థ్యాన్ని గూర్చి పలు ఉదాహరణలను ఉటంకిస్తూ ఆయన తెలిపారు.ఈ మధ్య జరిగిన యుద్ధంలో మన శాస్త్రవేత్తలు తయారు చేసిన క్షిపణులను ఎస్పీ రావుల గిరిధర్ గుర్తు చేశారు.భావి తర%శీ% సంస్కారవంతమైన స్ఫూర్తి వంతమైన జీవన విధానాన్ని అలవచుకునేలా తయారు చేసే శక్తి సామర్థ్యాలు ఒక్క ఉపాధ్యాయుని పైనే ఉన్నాయని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం కోర్స్ డైరెక్టర్ మంజులత,జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు ఎఎంఒ మహానంది ఎస్పీ ని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో , సెంటర్ ఇంచార్జి, మంజులత డి ఆర్ పి లు శ్రీనివాసులు, సుదర్శన్ రావు మల్లేష్ కుమార్, సాయి చందర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్లో చిన్నారుల జీవితాలపై వ్యాపారాలు మొదలు



**- ఎల్కేజీ చదువులకే సుమారు రూ.50వేలకు పైగా ఫీజులులి**
**- విద్య పేరుతో అధిక దోపిడీకి తినలేపి విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న ప్రైవేట్ యజమాన్యాలు ...**
**- ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు ఏవి అంటూ ప్రశ్నించిన సేవాలాల్ సేన వరంగల్ జిల్ల అధ్యక్షులు సంతోష్ నాయక్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 30(నిజం న్యూస్)విద్యా వ్యవస్థను వ్యాపారంగా మారుస్తున్న కార్పొరేట్ శక్తులు. అన్ని వ్యాపారాల కంటే విద్యను అనుసరించి స్కూలు నడిపిస్తే కోట్లు సంపాదించొచ్చు అన్న ఆలోచనలు పెట్టుబడుదారులు ఎలాంటి అవగాహన, అనుమతులు, నియమ నిబంధనలు లేకుండా ప్రైవేట్ స్కూల్లో నడిపిస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఇప్పటికే కార్పొరేట్ స్కూల్లో అడ్మిషన్లు ప్రక్రియ జోరు కొనసాగిస్తున్నాయి. గ్రామ గ్రామాన పాఠశాల ఉపాధ్యాయులకు టార్గెట్లు పెడుతూ లేనిపోని ఆశలు చూపుతూ విద్యార్థి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నారు. ఉపాధ్యాయులకు అడ్మిషన్లకు వేతనాలకు లింక్ పెడుతున్నాయి.రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ రంగ స్కూళ్ళల్లో 24 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు.అయితే కేవలం 11 వేల ప్రైవేటు స్కూళ్ళల్లో 36 లక్షల మంది చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అసౌకర్యాలను, అధికారుల పర్యవేక్షణ లోపాన్ని, ఉపాధ్యాయుల నిర్లక్ష్యాన్ని గమనిస్తూ తల్లిదండ్రులు కూడా ప్రైవేటు స్కూళ్ల వైపే మొగ్గు చూపుతున్నారు.నర్సరీ, ఎల్కేజీ, యూకేజీల్లో చేర్పించేటప్పుడే మంచి స్కూళ్ల కోసం గాలిస్తున్నారు. దీంతో ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వారికి గాలం వేస్తున్నాయి.అందమైన బ్రోచర్లతో, ఆకర్షణీయమైన వాట్సాప్ మెసేజీలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.తమ స్కూల్లో చేరితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నమ్మ బలుకుతున్నాయి.అడ్మిషన్లు మొదలయ్యేలోగా చేరే వారికి ప్రత్యేక ప్యాకేజీ అంటున్నాయి. రూ.50 వేలు మొదలుకొని, పెద్ద కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్లలో లక్షల వరకూ ఫీజులు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే విద్యావ్యవస్థను పూర్తిస్థాయిలో కార్పొరేట్ శక్తులు వ్యాపారంగా మార్చే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఏడు అడ్మిషన్లు ప్రారంభమయ్యే సరికి అధికారులకు ముడుపులు వస్తున్నాయి, అందువల్ల విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఫిర్యాదులకు అధికారుల నుండి స్పందన లేదు. ఇకనుంచి అయినా విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలి.

# హెల్తీ,చిల్లీ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ పట్టణం లోని న్యూటౌన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్తీ,చిల్లీ కేఫ్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మంచి లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ , సాదుల్లా, హాధీ, ఫయాజ్, అవేజ్ , ముస్తాఖ్, జమీర్, మక్సూద్ హుసేన్, , అజ్మత్ అలి, తఖి, మోయీజ్,జహీర్ తదితరులు పాల్గొన్నారు

# దొంగతనం చేసిన వ్యక్తికి జైలు శిక్ష...

**- వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)దొంగతనం కేసు ఋజువైనందున నేరస్తునికి 3 సంవత్సరల జైలు శిక్ష 200/- రూపాయల జరిమానా విధించిన వనపర్తి ఆత్మకూర్ కోర్ట్ మొదటి అదనపు న్యాయమూర్తి బి.శ్రీలత మేడం నేడు తేది:30-05-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.ఆత్మకూరు పోలీస్టేషన్ పరిధిలో పిర్యాధి పరమాల మణి వర్ధన్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి వయసు 59 సంవత్సరాలు వృత్తి.వ్యవసాయము గ్రామము ఆత్మకూరు టౌన్ , తేది 23-02-2025 నాడు ఫిర్యాది తన ఇంటి నుండి యాంకర్ రిపేర్ చేయించడానికి వెళ్ళగా ఇంట్లో ఉన్న తన తమ అత్త పక్కింటి వెళ్ళగా మధ్యాహ్నం ఒకటిన్నర రెండు గంటల సమయంలో నేరస్తుడు బొల్లి కురుమూర్తి తండ్రి జమ్మన్న నివాసము ఆత్మకూర్ టౌన్ .ఫిర్యాది ఇల్లు తాళం పగలగొట్టి ఇంట్లో పూజ గదిలో ఉన్న హుండీ నీ అందులో డబ్బులను 1500 రూపాయలు దొంగతనం జరిగినది అనే ఫిర్యాదుపై తేధి 23-05-2025 రోజు హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేయగా,ఎస్సై, వి.నరేందర్ నేరస్తుడిని అరెస్టు చేసి చార్జీట్ దాఖలు చేయగా ఎస్సై ఆదేశానుసారం కోర్టు డ్యూటీ అధికారి, రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్, అరుణోదయ కుమార్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున నేడు మొదటి అదనపు న్యాయమూర్తి శ్రీమతి బి.శ్రీలత మేడం తీర్పు వెలువరించడం జరిగిందని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను,కోర్టు డ్యూటీ ఆఫీసర్ ను డిఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని డిఎస్పీ తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

# భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి...





**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు.తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం,రాజకీయపరమైన అవకాశాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తులు చేశారు.సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి తో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, సగర సంగం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు వనపర్తి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 2 వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ వేడుకల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను సూచించారు. వేదిక, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖ చేయాలని సూచించారు.వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత...

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని%ా %ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం.రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గాలు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాలలో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్యవు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగచెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది

# కాకినాడ సామర్లకోట కెనాల్ కు నీరు విడుదల...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 30 :- కాకినాడ జిల్లాలో ఖరీఫ్ 2025 పంటకు విత్తనాలు వేసుకొనేందుకు గోదావరి ఈస్ట్రన్ డెల్టాకు కాకినాడ కెనాల్ , సామర్లకోట కెనాల్ , బ్యాంక్ కెనాల్ కు జూన్ 1 వ తేదీ నుండి రోజుకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈస్ట్రన్ డెల్టా లో రైతులు త్వరిత గతిన విత్తనాలు వేసుకునేందుకు జూన్ 1 తేదీ నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారుఅదేవిధంగా పురుషోత్తం పట్నం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి జూలై మొదటి వారంలోనూ, ఏలేరు రిజర్వాయర్ నుండి జూలై మొదటి వారంలోనూ , పంపా రిజర్వాయర్ నుండి ఆగస్టు మొదటి వారంలోనూ నీటిని విడుదల చేయడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. నీటి విడుదల సమయాలను బట్టి రైతులు ఖరీఫ్ 2025 పంటను సాగు చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి సూచించారు.

# వనపర్తి పట్టణ రోడ్ల విస్తరణకు సహకరించాలి

**- స్థానిక శాసన సభ్యులు తూడి మెఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ మాత్రం తప్పకుండా జరుగుతుందన్నారు. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి - పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. వనపర్తికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఎక్కడ లేనివిధంగా సైఫాన్ డ్యామ్, చారిత్రాత్మక పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడే ఉన్నాయన్నారురోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ఒకే ప్లాట్ ఫాం పద్ధతిలో వంకరలు లేకుండా అలన్మెంట్ ఉంటుందన్నారు.





జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గత పదేళ్లలో వనపర్తి పట్టణ జనాభా రెండింతలు అయ్యాయని, రాబోయే రోజుల్లో నాలుగింతలు కావచ్చన్నారు. జనాభాకు భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా రోడ్లు ఉండాలని అన్నారు. పట్టణాల్లో కనీసం వంద ఫీట్ల రోడ్డు ఉండాలని, అప్పుడే పట్టణం అభివృద్ధి చెంది వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి పట్టణానికి ఒక మాస్టర్ ప్లాన్ ఉంటుందని, వనపర్తి పట్టణానికి 2000 సంవత్సరంలోనే ప్లాన్ తయారు చేసి 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదించడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ ప్రజలకు చాలా అవసరమని, విస్తరణ వల్ల ఎక్కువ లాభం రోడ్డు పక్కన ఉన్న వ్యాపారస్తులకు కలుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టి.డి.ఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో డెవలపర్స్ కు అమ్ముకొని నాలుగింతల లాభం పొందవచ్చు అన్నారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్ల కు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ...




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నిజం బ్యూరో ( రామరాజు ) మే 30 :రాజానగరం నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు రాజనగరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ఆదేశాలకు అనుగుణంగా తెలియజేయ ముఖ్య సమాచారం... జూన్ 1న ఆదివారం కావడంతో మే 31న ఉ.7 గంటలకే సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పథకం ద్వారా వృద్ధులకు, వికలాంగులకు, పింఛన్ డబ్బులు అందజేస్తున్నారు. కావున రాజానగరం నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తమ తమ గ్రామాలలో ఈ యొక్క పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుచున్నాం.

# అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేలు మంజూరు చేయాలి

కాకినాడ, మే 30 (నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సెక్యూరిటీ గార్డ్ సమస్యలను పరిష్కరించాలని, బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపర్డెంట్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డ్స్ పెంచిన బకాయి జీతాలు 7 నెలలుగా చెల్లించలేదని, బకాయి జీతాలు, పి ఎఫ్ ఈఎస్ఐ పూర్తిస్థాయిలో చెల్లించాలని, రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, విశాఖ జిల్లా నుండి సుమారు రోజుకి 4,000 మంది పైనే వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వస్తూ ఉంటారని, వారందరికీ, వైద్యం అందించే డాక్టర్లకు రక్షణగా సెక్యూరిటీ గార్డ్స్ పనిచేస్తున్నారని, వారిపై అనేకసార్లు దాడులు జరుగుతున్న భరిస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, సెక్యూరిటీ గార్డ్స్ ను తక్షణమే పర్మనెంట్ చేయాలని ప్రసాద్ అన్నారు. కాంట్రాక్టర్ పరిధి పూర్తి కావడంతో బకాయి వేతనాలు, పి.ఎఫ్, ఈ.ఎస్.ఏ పూర్తిస్థాయిలో చెల్లించే విధంగా సూపరిండెంట్ గారు చొరవ చూపాలని మేడం గారు తెలియజేశారు. కొత్త కాంట్రాక్టర్ ద్వారా సెక్యూరిటీ గార్డ్స్ కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు



చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్ కాంట్రాక్టర్ వారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్ గార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.వి.రామయ్య,ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మందపల్లి జాన్ బాబు, కోశాధికారి డి.మధు, వి. శ్రీనివాసరావు, కే. వెంకటేష్, పి. రమణమ్మ, ఏ. లవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# చర్చి ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం పిట్టలవానిపాలెం గ్రామంలో క్రీస్తు లూథరన్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది





# బాపట్ల లో పలు హొటళ్ళు, రెస్టారెంట్ లలో ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవరాజ్ ఆధ్వర్యంలో తనిఖీలు

బాపట్ల (నిజం చెపుతాం ) ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాట ప్రకారం,ప్రజల ఆరోగ్యంతో ఉండాలని ఉద్దేశంతో తన కర్తవ్యం లో భాగంగా హొటళ్లు, రెస్టారెంట్ పై ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ దేవరాజ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు , ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని,బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లో శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఉన్న హొటళ్లు, రెస్టారెంట్ లలోని అందులోని ఆహార పదార్థాలు తనిఖీలు జరిపారు. పలుచోట్ల ఆహార పదార్థాల తయారీ నిల్వ, లోపాలను గుర్తించారు. నిబంధనలు పాటించని నిర్వాహకులకు నోటీసులు అందజేశారు. అనుమానం ఉన్న పదార్థాలను శాంపిల్స్ తీసుకోవడం జరిగింది. వాటిని పరీక్షల నిమిత్తం లేబరటేరికి పంపడం జరుగుతుంది అన్నారు. రిపోర్ట్స్ ఆధారంగా నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. వంట చేసే ప్రదేశం, సరుకులు నిల్వ చేసే ప్రాంతం లో అపరిశుభ్ర వాతావరణాన్ని గుర్తించారు. చిమ్నీలు నూనె కారడంతో అపరిశుభ్రం గా ఉన్నాయని హెచ్చరించారు. కూరగాయలు, ఆహార పదార్థాలు వాటిని తనిఖీ చేయారు ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి కె దేవరాజు మాట్లాడుతూ... హొటల్ రెస్టారెంట్ల యాజమాన్యానికి ఎప్పటికప్పుడు కూరగాయలు, మాంసం, తాజాగా ఉంచుకోవాలని సూచించారు. సరుకులు, పాల ప్యాకెట్స్ వాటి కాలంతిరిన సరుకులను జాగ్రత్తగా చూసుకొని వాడాలని హెచ్చరించడం జరిగింది. నూనె కూడా తాజా నూనె వాడాలని అన్నారు. బిరియాని లో కృత్రిమ రంగులను వాడారాదని నిబంధలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ దేవరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు దేవరాజు, సిబ్బంది అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో ప్రజల ఆరోగ్యం పట్ల, తన కర్తవ్యం లో భాగంగా శ్రద్ధ చూపిస్తున్న ఫుడ్ ఇన్స్పెక్టర్



దేవరాజు ఆకస్మిక తనకి పట్ల పలువురు ప్రజలు తమ హర్షం వ్యక్తం చేశారు

# పోలీస్ కానిస్టేబుల్ తుది వ్రాత పరీక్ష కేంద్రాల పర్యవేక్షణ...






**- పోలీస్ కానిస్టేబుల్ తుది రాత (మెయిన్స్) పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ .**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 30 :కాకినాడలో జిల్లాలో జూన్ 1తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరగనున్న ఏ పీ ఎస్ ఎల్ బి ఆర్ బి పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్ష (మెయిన్స్)కు సంబంధించి, పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కాకినాడజిల్లా ఈఎపీ. కాకినాడలో జిల్లాలోని గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామం లోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ, గవర్నమెంట్ ఐటిఐ కాలేజీ, టెక్నాలజీ కాలేజీ, మోహన్ కాలేజీ, ఐడియల్ కాలేజీ ఆఫ్ టెక్నాలజీ, వి ఎస్ లక్ష్మి కాలేజీలలో ఉన్న 12 పరీక్షా కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పరీక్షా ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లా పోలీసు అధికారులకు తగు సూచనలు చేస్తూ, గేట్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని, పరీక్ష వ్రాయాడానికి వచ్చే అభ్యర్థులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా, మహిళా అభ్యర్థులను మహిళా పోలీస్ కానిస్టేబుళ్లతో తనిఖీలు నిర్వాహించెటట్లు చూడాలని అదనపు ఎస్పీ పరిపాలన శ్రీ ఎం జె వి భాస్కర రావు కి సూచనలు చేసారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లను, స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు.

# పేట మంచి నీటి చెరువుల పరిశీలన మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి....





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మే: 30చిలకలూరిపేటలోని మంచినీటి చెరువులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. నాగార్జునసాగర్ జలాశయం నుండి చెరువులకు అందుతున్న తాగునీటి సరఫరాను, దాని వినియోగాన్ని పర్యవేక్షించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి మేరకు, కెనాల్ అధికారులు కేవలం తాగునీటి అవసరాల కోసమే నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది చుక్క నీరు కూడా వృథా పోకుండా ఆయిల్ ఇంజిన్లను ఏర్పాటు చేసి నీటిని చెరువులకు పంపింగ్ చేస్తున్నారు. ఈ పంపింగ్ విధానాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటితో పాటు మున్సిపల్ చైర్మన్ రఫాని, కమిషనర్ శ్రీహరి పరిశీలించారు. ఈ నీటితో చెరువులు పూర్తిగా నిండితే పుర ప్రజల తాగునీటి అవసరాలకు మరో మూడు నెలల పాటు సరిపోతుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కమిషనర్ శ్రీహరి ప్రజలు నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని, పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. నీటి కొరతను అధిగమించడానికి ప్రజల సహకారం అవసరమని ఆయన గుర్తు చేశారు.

# లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకోవాలి

**- బి.శ్రీలత ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు పాత కేసులను రాజీ చేసుకోవాలని శ్రీలత ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ (14.06.2025) మరియు స్పెషల్ లోక్ అదాలత్ (09.06.2025 నుండి 14.06.2025) సందర్భంగా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న క్రిమినల్ కేసులను రాజీ చేసుకునే విధంగా కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీపరచాలని సూచించారు

# ఘనంగా 55వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

**- ఐక్యత పోరాటం నినాదంతో ఏర్పడిన సిఐటియు**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 30 :-సిఐటియు 55 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జి జి హెచ్ వద్ద పతాకావిష్కరణ సిఐటియు జాతీయ వ ఉపాధ్యక్షురాలు జి బేబీ రాణి చేశారు. తొలుత సిఐటియు ఆఫీసు వద్ద జిల్లా అధ్యక్షులు దువ్వా శేష బాబ్జి పతాకవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 1970లో సిఐటియు ఐక్యత పోరాటం నినాదంతో ఏర్పడిందని నాటి నుంచి నేటి వరకు కార్మిక సంఘాల మధ్య ఐక్యత కోసం కార్మికుల మధ్య ఐక్యత కోసం కార్మిక హక్కుల కోసం కార్మికుల పక్షాన నిలబడి నికరంగా పోరాటం చేస్తున్న ఏకైక సంఘం సిఐటియునే అని అన్నారు. నేడు దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలను కాలరాసే విధంగా 44 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్స్ కింద తీసుకురావాలని చూస్తుందని దీనిని ఎంత మాత్రం కార్మిక వర్గం సహించేది లేదని అన్నారు 55వ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో కార్మిక వర్గం మరింత ఉత్తేజంతో పోరాటాలకు సిద్ధపడాలని అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం కనీస వేతనాల అమలు కోసం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, స్కీం వర్కర్లందర్నీ నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అటువంటి డిమాండ్స్ తో జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.





రాష్ట్రంలో కార్మికుల వేతనాల సవరణ చేసి దాదాపు 14 సంవత్సరాలు కాలం అవుతుంది అయినా కానీ నేటికీ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. కార్మికులు కష్టజీవులు సమస్యలపై ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని అట్లా కాకుండా కార్మికులపై భారాల మోపే విధానాలను తీసుకురావడం సరైనది కాదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తేనే అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఈ ప్రత్యేక హోదా సాధనకు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇరువురు కేంద్రం పై ఒత్తిడి తీసుకువచ్చి ప్రత్యేక హోదాను తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేని పక్షంలో కార్మిక వర్గ ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ వాహనాలను రద్దు చేయడం ద్వారా రాష్ట్రంలో 18 వేలమంది పైబడి కార్మికులను రోడ్డును పాడేస్తుందని ఇది దారుణం తక్షణమే రాసిన వాహనాలను యధావిధిగా మరింత పటిష్టంగా నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు కే సత్తిరాజు, సిహెచ్ పద్మ, నగర సిఐటియు నాయకులు మలకా వెంకటరమణ, పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు నాయకులు దుంపల ప్రసాద్, స్వామి, అప్పలరాజు, వర్మ, శ్రీనివాస్, ఆశా యూనియన్ నాయకులు, భారతి, పాప, నాగలక్ష్మి, మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, శ్రీను, శానిటేషన్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, రమేష్, వాసు మరియు టి రాణి, టి రాజా తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైనా మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 30 (నిజం చెపుతాం)పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చిట్యాల గ్రామానికి చెందిన శివకుమార్, సావిక ల వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆర్ జి గార్డెన్ లో నిర్వహించిన వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాల గ్రామంలో నిర్వహించిన పుల్లయ్య, మాధవి దంపతుల కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించారు.వనపర్తి పట్టణం 22వ వార్డు సగర కాలనీలో నిర్వహించిన పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన రాజ వర్ధన్ రెడ్డి సంధ్యల కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరు చిన్నారిని ఆశీర్వదించారూ. అనంతరం వనపర్తి పట్టణం రాంనగర్ శారద కాలనీలో ఈనాడు రిపోర్టర్ అమరేందర్ గౌడ్ నూతన గృహప్రవేశానికి ఆయన హాజరయ్యారు.వనపర్తి పట్టణం మర్రికుంటలో బిజినపల్లి మండలానికి చెందిన శ్రీశైలంగౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫర్గూజన్ ట్రాక్టర్ షోరూమ్ ను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సేవలో విద్యకే తొలిప్రాధాన్యత...

**- ఇన్నర్‌వీల్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని**

**-రవిశంకర్ ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి రూ.10.20 లక్షల చెక్కు అందజేత**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 30 యడ్లపాడు అనాథ బాలల విద్యాభ్యున్నతికి ఇన్నర్‌వీల్ క్లబ్ భారీ విరాళాన్ని అందించింది. యడ్లపాడు మండలం కొత్తపాలెం(పుట్టకోట) గ్రామంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక గురూజీ రవిశంకర్ ఆశ్రమ పాఠశాల(ఆర్ట్ ఆఫ్ లింగ్)కు రూ.10.20 చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాల్లో పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు ఉచిత విద్య, సౌకర్యాలను అందించడంలో ఇన్నర్‌వీల్ తొలిప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే మద్ది లక్ష్మయ్య గ్రూప్స్ కంపెనీ డైరెక్టర్ మద్ది వెంకటేశ్వరరావు, లలితమ్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో రూ.10.20 లక్షల విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ఆశ్రమ పాఠశాలలో మూడు బ్లాక్‌ల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పుస్తకాలు, తాగునీటి సౌకర్యాలు ఇతరేత్ర వాటిని సమకూర్చనున్నట్లు వెల్లడించారు. క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ ప్రేమలత మాట్లాడుతూ ఆధ్మాత్మిక గురూజీ రవిశంకర్ ఆధ్వర్యంలో కొండవీడు కొండల నడుమ పచ్చని ప్రకృతితో అనాథ విద్యార్థుల కోసం ఆశ్రమ పాఠశాల నిర్వహించడం పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇక్కడ 180 మంది పిల్లలకు మానవత విలువలతో ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. ఇన్నర్‌వీల్ చిలకలూరిపేట శాఖ ఇంతటి భారీ విరాళాన్ని సేకరించి అందించడం అభినందనీయం అన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు భారీ విరాళాన్ని అందించిన క్లబ్ సభ్యుల్ని హెచ్ఎం కృతజ్ఞతలు



తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గట్టు సరోజిని, దాత మద్ది లలిత, డాక్టర్ గట్టు రంగారావు, ఏసీ చైర్మన్ సభ్యులు కోలా విజయలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, సభ్యులు జాస్తి ప్రమీలా, కె భారతి, ఎం పద్మావతి, జి రత్న, ఆశ్రమ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# టిట్కో సముదాయంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఫ్యాన్లు పంపిణీ





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 30చిలకలూరిపేట: టిట్కో గృహ సముదాయంలో నివసిస్తున్న లబ్ధిదారులకు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఫ్యాన్లు పంపిణీ జరిగింది. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే పుల్లారావు, వారికి ఉపశమనం కలిగించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు.ప్రతి కుటుంబం సుఖంగా, సంతోషంగా జీవించేలా చూడటం తమ బాధ్యత అని పుల్లారావు నచెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, టిట్కో లబ్ధిదారులు సంఖ్యలో పాల్గొన్నారు. ఫ్యాన్‌లు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం అధికారులు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కి కృషి చేయాలి: మాజీ మంత్రి విడదల రజిని





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 30చిలకలూరిపేట :వైఎస్ఆర్సీపీ లో పదవులు పొందిన నాయకులు పార్టీ పటిష్టత కి కృషి చెయ్యాలని మాజీ మంత్రి విడదల రజిని సూచించారు.ఈ రోజు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా ఉపాదక్ష్యులుగా మరియు కార్యదర్శులు గా నియమితులైన మద్దూరి కోటిరెడ్డి , వలేటి వెంకటేశ్వరరావు ,జిల్లా అధికార ప్రతినిధులుగా నియమితులైన ఉడతా వెంకటేశ్వర రావు మరియు రాష్ట్ర ఐటీ విభాగ రీజినల్ కో ఆర్డినేటర్ నియమితులైన పాలూరి అంజిరెడ్డి మాజీ మంత్రి విడదల రజిని ని వారి నివాసంలో కలసి వారు వివిధ హోదాల్లో నియామకంకావటానికిసహకరించినందుకు గాను కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకొని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారుమరియు జగనన్న హయంలో మనం ప్రజలకి చేసిన మేలు,ప్రజల పట్ల మనం చూపిన ప్రేమ నేడు ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం లో కరువయ్యాయని,మనం చేసిన మంచి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రతి పేదవాడికి మనం చేసిన సంక్షేమం, చేసిన అభివృధి ఎప్పటికీ మర్చిపోరు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు అని తెలిపారు.రాబోయే రోజుల్లో అందరం కష్టపడి పని చేసి జగన్ మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రి చెయ్యడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్పిత ఏకాభిప్రాయ ప్రహసనం

కారణం ఆయనకే బాగా తెలియాలి కానీ ప్రధాని నరేంద్ర మోడీ పహల్గాంలోని బైసరన్ లోయలో సాగిన అమానుష హత్యాకాండపై పార్లమెంట్‌లో జరిగిన రెండు అఖిలపక్ష సమావేశాలకూ హాజరు కావద్దని నిర్ణయించుకున్నారు. దీనిపై భారతదేశం స్పందన ఎలా వుండాలో చర్చించేందుకు జరిగిన ఆ సమావేశాలకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఐక్యరాజ్యసమితి టెర్రరిస్టు సంస్థగా నిర్ధారించిన లష్కరే తోయిబాతో ముడిపడిన టెర్రరిస్ట్‌లు సాగించిన హత్యలను వారు నిష్కర్షగా ఖండించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకునే సరైన ప్రతిచర్యలకు తమ మద్దతు ప్రకటించారు. కాల్పుల విరమణ ప్రకటన దాకా ఈ ఏకాభిప్రాయం చెక్కు చెదరకుండా వుంది. మిలిటరీ చర్య ముగిసే వరకూ ఎలాంటి ప్రశ్నలు లేవనెత్తకుండా సంయమనం పాటించాయి.అయితే తాను, తమ ప్రభుత్వం కాల్పుల విరమణకు దోహదం చేశామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించారు. వాణిజ్యపరమైన పర్యవసానాలు వుంటాయిని తాను హెచ్చరించాకనే భారత్-పాక్ దేశాలు ఒత్తిడికి దిగివచ్చాయని చెప్పారు. ఇది ఆశ్చర్యకరమేగాక సిమ్లా ఒప్పంద స్ఫూర్తిని ఉల్లంఘించేది కూడా. సంప్రదింపులతో పరిష్కారం కోసం ప్రయత్నాలు సాగిన ఫలితంగా కుదిరిన ఒప్పందం అది. రెండు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారానే అన్ని వివాదాలు పరిష్కరించుకోవడానికి కట్టుబడేలా చేసింది. అయినాసరే కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా మార్చేందుకు పాకిస్తాన్ నిరంతరం ప్రయత్నాలు చేస్తూనే వచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ చెప్పింది పూర్తిగా యథాతథంగా తీసుకునేట్టయితే దాని ప్రకారం అది అంతర్జాతీయాకరించబడింది. దీనివల్ల వ్యూహాత్మకంగానూ దౌత్యపరంగానూ తీవ్ర పర్యవసానాలు తప్పవు.భారతీయ అధికారులు, ప్రభుత్వం కూడా ద్వైపాక్షిక చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ జరిగిందని ప్రకటిస్తున్నా చెప్పుకోదగిన గందరగోళం ఏర్పడింది. ఈ ప్రకటనల విశ్వసనీయతపై నిజంగానే అనుమానాలు నెలకొన్నాయి.ఈ ప్రధాన సమస్యతోపాటు అధికారిక వివరణ రావాల్సిన ఇతర విషయాలు కూడా వున్నాయి. ఇవి ముఖ్యంగా సైనిక చర్య చుట్టూ అల్లుకుని వున్నాయి. ప్రధాన మీడియా విద్వేషమైన నిరాధార కథనాలు ప్రచారం చేసిన ఫలితంగా ఇది మరింత అవసరంగా మారింది. వీటిలో కొన్ని వార్తా కథనాలు, మరీ ముఖ్యంగా మే 8 రాత్రి ప్రసారమైనవి ఎంత దారుణంగా నడిచాయంటే భారతీయ మీడియాను అంతర్జాతీయ

# ఇటీవల యాక్సిడెంట్ జరిగిన శ్రీనివాసరావు వారి కుమారుని పరామర్శించిన: మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 30చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ శ్రీనివాసరావు మరియు అతని కుమారునికి ఇటీవల యాక్సిడెంట్ జరగగా, ఈ రోజు పండరిపురం లోని వారింటికి వెళ్ళి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని, వారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మదన్, మద్దుమాల రవి, రాయని శ్రీను మరియు వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ కోలుకోవడానికి కనీసం నాలుగైదేళ్లు పడుతుంది: అమిత్ షా

ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా తొలిసారిగా ఈరోజు జమ్మూకశ్మీర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు."ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా, పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దుల్లోని పౌరులపై దాడులకు తెగబడింది. అయితే, మన బీఎస్ఎఫ్ దళాలు ఈ దాడులను అత్యంత సమర్థవంతంగా తిప్పికొట్టాయి" అని తెలిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన సుమారు 118 పోస్టులను మన బలగాలు నాశనం చేశాయని ఆయన వెల్లడించారు. "శత్రువుల సమాచార, నిఘా వ్యవస్థలను మనవాళ్లు ఒక్కొక్కటిగా కూల్చివేశారు. ఈ నష్టం నుంచి కోలుకోవడానికి పాకిస్థాన్‌కు కనీసం నాలుగైదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ అందించిన సమాచారం ప్రకారం, పాకిస్థాన్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని అమిత్ షా తెలిపారు. కొంతకాలం పాటు పూర్తిస్థాయి సమాచార ఆధారిత యుద్ధం చేసే స్థితిలో పాకిస్థాన్ లేదని ఆయన అన్నారు. బీఎస్ఎఫ్ దళాల అప్రమత్తత, స్పష్టమైన వ్యూహరచన, వాటిని విజయవంతంగా అమలు చేసిన తీరును హోంమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత సరిహద్దుల్లో ఎలాంటి దాడి జరిగినా, ఆ భారాన్ని మొట్టమొదట మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని ఆయన గుర్తుచేశారు.జమ్మూకశ్మీర్‌లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా, ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల్లో నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల వల్ల దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పరిహార ప్యాకేజీని ప్రకటిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పాక్ దాడులతో నష్టపోయిన పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన అమిత్ షా, అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

## 'బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు: ప్రధాని మోదీ

ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది" అని ఆయన పేర్కొన్నారు.భారత క్షిపణులు – మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి – తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు

## బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ ప్రగతి ప్రపంచానికే ఆదర్శమని వ్యాఖ్య

బలమైన నాయకత్వం, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే దృఢ సంకల్పం ఉంటే ఎంతటి ప్రగతినైనా సాధించవచ్చని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలనా కాలంలో తెలంగాణ సాధించిన విజయాలు కేవలం దేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ దేశాలకు సైతం ఒక నమూనాగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు.లండన్‌లో జరుగుతున్న 'బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025' సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్యం?' అనే అంశంపై ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు.కేటీఆర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మకమైన విధానాలను అనుసరించామని తెలిపారు. వివిధ రంగాల్లో చేపట్టిన మార్పులు, అనుసరించిన వ్యూహాలు, వాటి ద్వారా తాను పొందిన అనుభవాలు, ఆలోచనలను సభికులతో పంచుకున్నారు.కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల మధ్య అద్భుతమైన సమతుల్యతను సాధించిందని వివరించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనను ప్రజలకు మరింత చేరువ చేశామని, ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించే విధానాలకు పెద్దపీట వేశామని కేటీఆర్ గుర్తుచేశారు. విప్లవాత్మక మార్పులను స్వాగతించడంతో పాటు, నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడం వల్లే తెలంగాణ ఇతర రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.తమ పాలనలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల గురించి కేటీఆర్ ప్రస్తావించారు. ఇంజనీరింగ్ అద్భుతంగా ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌తో పోల్చదగిన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని ఆయన అభివర్ణించారు. కేవలం మూడేళ్ల రికార్డు సమయంలో అన్ని అనుమతులు సాధించి, నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించి ఈ ప్రాజెక్టును పూర్తి చేశామని, ఇది దేశం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిందని అన్నారు.ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి సీజన్‌లో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. అదేవిధంగా, కేసీఆర్ మార్గనిర్దేశంలో దేశంలోనే తొలిసారిగా కోటి ఇళ్లకు మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన వివరించారు. సంపదను సృష్టించడమే కాకుండా, దాన్ని సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలబెట్టిందని కేటీఆర్ అన్నారు.

## నష్టాలతో ముగిసిన మార్కెట్లు

నష్టాలతో ముగిసిన మార్కెట్లుఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 182 పాయింట్లు నష్టపోయి 81,451 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 82 పాయింట్ల నష్టంతో 24,750 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, ఎన్టీపీసీ, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఎటర్నల్, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎల్%ఉ%టీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాలను ఆర్జించాయి.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 85.57 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ ధర 64.41 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ధర ఔన్సుకు 3,296 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ

ప్రభుత్వ ఉద్యోగులు పనితీరులో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని, పాలనలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సూర్యాపేటలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధిక మొత్తంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తోందని, చివరి గింజ వరకూ కొంటామని రైతులకు భరోసా ఇచ్చారు. రేషన్లో బియ్యంతో పాటు నిత్యావసరాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను డెన్మార్క్ అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో ప్రారంభిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే ఉదయ సముద్రం పనులను ఆపేసిందని ఆరోపించారు. కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టు కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కూలిపోయిందని, ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు అవసరం లేకుండానే ఎక్కువ వరి పండిందని పేర్కొన్నారు.తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని, ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఉమ్మడి జిల్లాకు కృష్ణా, గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తామని, లక్ష మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాములు నిర్మిస్తామని ప్రకటించారు. తెలంగాణలో 20 లక్షల ఎకరాలు ఆయిల్ పాం సాగుకు అనుకూలంగా ఉందని, అందుకు తగ్గట్టుగా ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని తుమ్మల వివరించారు.

## కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆస్తి గొడవలు: కోమటిరెడ్డి

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుటుంబంపై, పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులైన కేటీఆర్, కవిత, హరీశ్ రావు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ విభేదాలు బయటపడి వారు విడిపోకుండా ఉండేందుకే వారంతా కలిసి డ్రామా ఆడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు.కవిత రాసిన లేఖ, హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో నెలకొన్న తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని స్పష్టం చేస్తున్నాయని కోమటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. వారి అసమర్థ పాలన వల్లే రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులు కూడా ఆగిపోయాయని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయారని, ప్రజలు ఆ పార్టీని పూర్తిగా మర్చిపోయారని ఆయన ఎద్దేవా చేశారు.గత పాలకుల వల్ల రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, మహాలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయడంలో అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో కిషన్ రెడ్డి సహకరించడం లేదని ఆయన విమర్శించారు.

## మోదీపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తీవ్రంగా స్పందించిన కిషన్ రెడ్డి

నిన్న జరిగిన 'జైహింద్ సభ'లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ, పాకిస్థాన్‌తో యుద్ధ విరమణ విషయంలో ప్రధాని మోదీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. "దేశ ప్రజలు, వీర జవాన్లు పాకిస్థాన్‌ను అంతం చేయాలన్న పట్టుదలతో ఉండగా, వారి ఆవేశంపై కేంద్ర ప్రభుత్వం నీళ్లు చల్లింది" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, "140 కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ తాకట్టు పెట్టారు" అని రేవంత్ రెడ్డి విమర్శించారు.ఈ వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తీవ్రంగా స్పందించింది. "విమానం అంటే దిల్‌సుఖ్‌నగర్ రోడ్ పక్కన దొరికే బొమ్మ అనుకునే సీఎం రవ్వంత రెడ్డి గారు, మీరు రఫేల్ గురించి మాట్లాడితే ఒకటో తరగతి పిల్లవాడు కూడా నవ్వుతాడు" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది.కిషన్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి ఆ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వరకు మన సైన్యాన్ని నిత్యం కించపరుస్తూనే ఉన్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌకబారు రాజకీయాలు చేయడం ఇదే మొదటిసారి కాదని, గతంలో సర్జికల్ స్ట్రైక్స్‌ను కూడా ప్రశ్నించారని కిషన్ రెడ్డి ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. "కాంగ్రెస్ పార్టీకి మన శత్రువుల భాష మాట్లాడటం పరిపాటే" అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## ఆపరేషన్ సిందూర్ ముగియలేదు

భారత నౌకాదళానికి చెందిన ప్రతిష్ఠాత్మక విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా నౌకాదళ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత నౌకాదళం ప్రదర్శించిన అద్భుతమైన సముద్ర సంసిద్ధతను కొనియాడారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, "శక్తిమంతమైన దాడులతో భారత్ దూసుకురావడంతో, సైనిక చర్యలను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచ దేశాలను అభ్యర్థించింది. మనం మన నిబంధనలకు అనుగుణంగానే ఆపరేషన్‌ను నిలిపివేశాం. ఆ సమయంలో నౌకాదళం పాత్ర ప్రశంసనీయం. పాకిస్థాన్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను మన వాయుసేన ధ్వంసం చేయగా, అదే సమయంలో సముద్రంలో మన నౌకాదళం చూపిన సంసిద్ధత పాకిస్థాన్ నౌకాదళాన్ని కనీసం ఒక్క అడుగు కూడా కదలనివ్వకుండా చేసింది" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.మీరు (నౌకాదళం) ముందుగానే మోహరించడంతో పాకిస్థాన్ ధైర్యం దెబ్బతింది. మీరు పాక్‌పై ప్రత్యక్షంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా రాలేదు. మీ సన్నద్ధతే ఆ దేశానికి బలమైన సందేశాన్ని పంపింది. భారత నౌకాదళ శక్తిని, సైనిక సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయంతో వణికిపోయింది" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కేవలం విరామం మాత్రమే ఇచ్చామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "పాకిస్థాన్ మరోసారి తప్పు చేస్తే, ఈసారి కోలుకునే అవకాశం కూడా ఇవ్వకుండా అత్యంత తీవ్రంగా ప్రతిస్పందిస్తాం" అని ఆయన హెచ్చరించారు.

## ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 1,100 మంది భారతీయులను బహిష్కరించిన యూఎస్

ఈ ఏడాది జనవరి నుంచి దాదాపు 1,100 మంది భారతీయులు అమెరికా నుంచి బహిష్కరణకు గురయ్యారని విదేశాంగ మంత్రిత్వ శాఖ (%వీజూూ%) గురువారం తెలిపింది. ఆ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన జనవరి నెల నుంచి ఇప్పటివరకు 1,080 మంది భారతీయులను బహిష్కరించారని చెప్పారు.వీరిలో 62 శాతం వాణిజ్య విమానాల ద్వారా తిరిగి వచ్చారన్నారు. అక్రమ వలసలకు సంబంధించి రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం కొనసాగుతుందని, అందుకే అక్రమ మార్గాల్లో అమెరికాలో ప్రవేశించిన వారిని మన దేశం వెనక్కి రప్పిస్తుందని ఆయన వివరించారు.లస సమస్యపై భారత్, అమెరికా మధ్య మంచి సన్నిహిత సహకారం ఉంది. అక్కడ అక్రమ హోదా కలిగి ఉన్న, చట్టవిరుద్ధంగా అక్కడికి ప్రయాణించిన భారతీయ పౌరులను బహిష్కరించే విషయంలో... వారి గురించి పూర్తి వివరాలు అందిన తర్వాత అన్ని విషయాలు ధ్రువీకరించుకున్నాక మేము వారిని తిరిగి స్వదేశానికి రప్పిస్తున్నాం. మేము ఇంతకు ముందు మీకు చెప్పినట్లుగా వారి జాతీయతలను మేము ధృవీకరిస్తాం. ఆ తర్వాత మాత్రమే వారిని తిరిగి ఇండియాకు తీసుకురావడానికి ప్రయత్నిస్తాం" అని ఆయన అన్నారు.తప్పిపోయిన ముగ్గురు భారతీయుల కోసం ఇరాన్‌తో సంప్రదింపులు: రణధీర్ జైశ్వాల్ ఇక, ఇరాన్‌లో తప్పిపోయిన ముగ్గురు భారతీయ పౌరులను గుర్తించడం కోసం భారతదేశం ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇరాన్ వైపు నుంచి కూడా మంచి సహకారం లభిస్తోందని విలేకరుల సమావేశంలో తెలిపారు. తప్పిపోయిన ముగ్గురు వ్యక్తుల కుటుంబ సభ్యులకు మంత్రిత్వ శాఖ అన్ని విధాలుగా సహాయం అందిస్తోందని చెప్పారు.

## కేసీఆర్ ను కలిసే అవకాశం వచ్చినా... కలవలేకపోయాను: కవిత

"నాకంటూ ప్రత్యేక జెండా గానీ, అజెండా గానీ లేవు. బీఆర్ఎస్ నా పార్టీ, కేసీఆరే నా నాయకుడు" అని కవిత మరోసారి తేల్చిచెప్పారు. పార్టీని కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. పార్టీలో కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రసక్తి లేదని కుండబద్దలు కొట్టారు.బీజేపీతో పొత్తుల అంశంపైనా కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీ వైపు చూడకూడదని... బీజేపీతో పొత్తు పెట్టుకుని బాగుపడిన పార్టీలు చరిత్రలో లేవు అని ఆమె వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామంటే అస్సలు ఒప్పుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీలో నెలకొన్న సమస్యలు, పుట్టుకొస్తున్న కోవర్టుల గురించే తాను అధినేతకు లేఖ రాశానని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎన్నో ఆవేదనలు భరించలేకే ఈ లేఖ రాయాల్సి వచ్చిందని తెలిపారు. "నా మీద దృష్టి తగ్గించి, ముందు లేఖను లీక్ చేసిన వారిని పట్టుకోండి" అని పార్టీ అధిష్ఠానానికి ఆమె హితవు పలికారు.